

12 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
సోమవారం | 27 నవంబర్ 2023 | www.navatelangana.com

సత్తుపల్లి పౌరుషాల గడ్డ

- డబ్బుకు అమ్ముడు పోరు : తుమ్మల
- భట్టి, రాగమయి గెలుపును ఆపలేరు
- పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



12లో...

అభివృద్ధిని చూసి నాకు ఓటేయండి

- బీఆర్ఎస్ సత్తుపల్లి అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య




12లో...

పంపకాలు.. పంచాయితీలు


మునుపెన్నడూ లేని విధంగా ఈసారి అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కూడా ముగియకముందే ఓట్ల డబ్బుల పంపకాలు మొదలయ్యాయి. ఎన్నికలకు కనీసం వారం రోజులముందే డబ్బులు పంచుతుండటం చర్చనీయాంశంగా మారింది. ఆ తర్వాత పంచలేమనా...? లేక డబ్బులందక అసంతృప్తితో ఉన్న ఓటర్ వివరాలు తెలుసుకుని తిరిగి ఇవ్వవచ్చనా? లేక ఎన్నికల ప్రచారం ముగిశాక ఎన్నికల కమిషన్ పంపకాలపై నిఘా మరింత పకడ్బందీ చేస్తుందనా..? అభ్యర్థులు, పార్టీల యోచన ఎలా ఉన్నా... గురువారం నుంచే రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల పంపకాలు ఊపందుకున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పోటాపోటీగా డబ్బుల పంపిణీలో నిమగ్నమయ్యాయి.

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

- పలుచోట్ల మొదలైన ఓట్ల డబ్బుల పంపిణీ
- ఈసారి ప్రచారం ముగియకముందే షురూ
- ఓటుకు రూ.3వేలకు పైనే పంపకాలు
- ఆ తర్వాత పంచలేమనా? లోపాలు దిద్దుకోవచ్చనా??
- 'పొత్తుల' కొట్లాటలు.. మిగులుబుకునే ఎత్తుగడలు
- పార్టీలకు తలనొప్పిగా మారిన పంపకాలు



మిగతా 3లో...



యాసంగిలో మొక్కజొన్న సాగు నిల్

- ఈ ఏడాది సుమారు అన్నదాతలకు నష్టం రూ. 102 కోట్లు
- సాగర్ నీటి సమస్య పాపం ప్రభుత్వానిదా? ప్రతిపక్షానిదా? ఎవరిది?

4లో...



బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులకు ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలి

- రైతుబంధుకు అనుమతించడం అంటే బీఆర్ఎస్ పార్టీకి మేలు చేసే విధంగా ఈసీ వ్యవహరించడమే
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

07లో...

ఓట్లను కూరగాయల్లా కొంటున్నారు

- బీఆర్ఎస్, కాంగ్రెస్ డబ్బులను నమ్ముకున్నాయి..
- సీపీఐ(ఎం) ప్రజలను నమ్ముకుంది.. భవిష్యత్ కమ్యూనిస్టులదే..
- ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే బీజేపీని ఓడించి తీరాలి..
- త్రిపుర మాజీ సీఎం, సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్
- మీ బతుకులను నిర్ణయించే ఓటు పోరాడేవాళ్లకు వేయండి : తమ్మినేని
- వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ కూసుమంచిలో రోడ్‌షో, బహిరంగ సభ

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

బీఆర్ఎస్, కాంగ్రెస్ డబ్బులను నమ్ముకున్నాయి...సీపీఐ(ఎం) మాత్రం ప్రజలను నమ్ముకుని ఈ ఎన్నికల్లో పోటీ చేస్తోందని త్రిపుర మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్ అన్నారు. ఓట్లను కూరగాయల్లా కొనుక్కునే వాళ్లను ఓడించి మీ కోసం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలో ఆదివారం రాత్రి నిర్వహించిన రోడ్‌షో, బహిరంగసభలో మాట్లాడారు. ముందుగా ప్రధాన ప్రధానరహదారిపై ర్యాలీ చేపట్టారు. పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చారు. మహిళలు ఎర్రచీరెలు ధరించి చేసిన కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది.

వార్త మెయిన్ పేజీలో...





నవతెలంగాణ
ఖమ్మం
సోమవారం | నవంబర్ 27 2023 | www.navatelangana.com

సీఎం కేసీఆర్ సభతో భట్టికి ఓటమి భయం

బీఆర్ఎస్ అభ్యర్థి కమల్ రాజు



నవతెలంగాణ-బోనకల్

మధిరలో ముఖ్యమంత్రి కేసీఆర్ సభతో మల్లు భట్టి విక్రమార్కకు తారాస్థాయికి ఓటమి భయం చేరుకుందని బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్‌రాజు అన్నారు. మండల పరిధిలోనే చిరునోముల, చొప్పకట్లపాలెం, ముష్టికుంట్ల గ్రామాల్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి శనివారం రాత్రి లింగాల కమల్ రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో ఆయన మాట్లాడుతూ కారు గుర్తుపై ఓటేసి నాకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. బోనకల్ మండల వ్యాప్తంగా ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందిస్తామన్నారు. దళిత కుటుంబాలలో వెలుగులు నింపిన కెసిఆర్ కి అండగా నిలవాలని కోరారు. బీఆర్ఎస్ కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, నాయకులు బంధం శ్రీనివాసరావు, షేక్ బిజాన్ బి, షేక్ హుస్సేన్ సాహెబ్, తన్నీరు పుల్లారావు, కొనకంచి నాగరాజు, రేగళ్ల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో విద్యార్థులకు కరాటే బెల్టుల ప్రదానం

నవతెలంగాణ-వైరా

న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ యాక్టివిటీస్‌లో భాగంగా ఈ సంవత్సరం కరాటేలో అత్యుత్తమ ప్రతిభ, నైపుణ్యాలను ప్రదర్శించిన 39 మంది విద్యార్థులకు కరస్పాండెంట్ డాక్టర్ పి. భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్, కరాటే తెలంగాణ ప్రెసిడెంట్, ఎగ్జామినర్ వి. చంద్రశేఖర్‌రావు యెల్లో, గ్రీన్, ఆరెంజ్, బ్లూ, పర్పుల్ బెల్టులను ప్రధానం చేశారు. ఎల్లో బెల్ట్ సాధించిన వారిలో విద్యార్థులు జోషిత, కినిత్, సాయి దీక్షిత్ ఉన్నారు. ఆరెంజ్ బెల్ట్ సాధించిన విద్యార్థులలో ఉదయ్ మహేందర్‌రెడ్డి, డియోన్, భవ్యశ్రీ, షిరీన్, గీతాక్షర, రాకేష్, ఆశిలేష్, గీతిక, వర్షిత ఉన్నారు. గ్రీన్ బెల్ట్ సాధించిన విద్యార్థులలో వెల్లి, లోకేష్, శ్రవణ్, రాజేష్, ఫ్రైసి, సలీంపాషా, మహిమ, రాజేష్ ఉన్నారు. బ్లూ బెల్ట్ సాధించిన విద్యార్థులలో అల్తాఫ్, రేవంత్, దినేష్, దేవవర్ష చందన, జేసుసా, అమృత, ప్రవస్తి, పర్నిక, సాయి జక్షిత, భానుప్రసాద్, వేధశ్రీ ఉన్నారు. పర్పుల్ బెల్ట్ సాధించిన విద్యార్థులలో గణేష్, మేహఫుజ్, ఓంకార్ భార్గవ్, చరణ్, నవనీత్, నవదీప్, మనికంఠ ఉన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ పి. భూమేష్ రావు, డైరెక్టర్ కుర్ర సుమన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ షాజీమాథ్యూ, ఎట నరసింహారావు, కరాటే మాష్టారు మెహబూబ్, విద్యార్థులు పాల్గొన్నారు.



బాల భారతి విద్యాలయంలో ఓటు ప్రాముఖ్యత కార్యక్రమాలు

నవతెలంగాణ-తల్లాడ

ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి.గౌతం ఆదేశానుసారం విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన కార్యక్రమం ఆదివారం నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ తెలిపారు. ఎన్నికల పట్ల అవగాహన కల్పించడానికి ఓటు హక్కు విలువ ప్రాముఖ్యతను తెలియజేసేందుకు ఓటర్లలో ఎన్నికల స్ఫూర్తి నింపడానికి రాజ్యాంగ దినోత్సవంలో భాగంగా విద్యార్థులు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించి రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఓట్ ఫర్ షుర్ అనే నినాదంతో కూడిన ఆకృతిలో అక్షరాలను పేర్చి అందర్నీ అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓట్లు కొనుగోలు చేసే పార్టీలకు బుద్ధి చెప్పండి

- ప్రజాస్వామ్యాన్ని ఓటు ద్వారా బ్రతికించండి
- నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా పోరాటాలు చేసే వారిని గెలిపించండి
- సీపీఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతి, జిల్లా నాయకులు మాదినేని రమేష్



నవతెలంగాణ-కల్లూరు

ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు డబ్బుతో ఓట్లు కొనుగోలు చేసి అధికారాన్ని చేయించుకోవాలని చూస్తున్నారని, అలాంటి వారికి ఓటు అనే వజ్రాయుధంతో గుణపాఠం చెప్పాలని సిపిఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతి, సిపిఐ(ఎం) జిల్లా నాయకులు, నియోజకవర్గ ఇన్‌చార్జి మాదినేని రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం కల్లూరు మండలం విస్తృతంగా రోడ్ షో ఇంటింటి ప్రచారం, గ్రామ కూడళ్ళల్లో జరిగే బహిరంగ సభల్లో పాల్గొని ప్రసంగించారు. ముచ్చవరం, యజ్ఞనారాయణపురం, చెన్నూరు, వాచ్యానాయక్ తండ, చంద్రుపట్ల, కల్లూరు, లింగాల, పెద్ద కోరుకోండి, పోచవరం, చిన్నకోరుకోండి, తాళ్ళూరు, వెంకటాపురం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టి పది సంవత్సరాలు గడిచిన ప్రజలకి ఇచ్చిన వాగ్దానం అమలు చేయలేకపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారం ఉంటేనే ప్రజల్లో ఉంటారని, అధికారం లేకపోతే ప్రజలకు కనుమరుగు అవుతారని ఆరోపించారు. ప్రజలిచ్చిన అవకాశాన్ని ప్రజల కోసం వినియోగించి ప్రజా సమస్యల పరిష్కరించి ఉంటే ఈరోజు డబ్బు పెట్టి ఓట్లు కొనుగోలు చేసేంత అవసరం బిఆర్ఎస్ పార్టీకి ఉండేది కాదన్నారు. ఎన్నికలు వచ్చేసరికి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుర్తుకొస్తారని ఈ పది సంవత్సరాలు ఎక్కడ ఉన్నారంటూ ప్రశ్నించారు. నిత్యం ప్రజలతో ఉండి ప్రజల ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజల పండగ నిలబడే సిపిఐ(ఎం) అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. అసెంబ్లీలో సత్తుపల్లి సమస్యలు ప్రస్తావించాలంటే మాచర్ల భారతిని అసెంబ్లీకి పంపారన్నారు. ప్రజా సేవ చేస్తూ ఏ చిన్న సమస్య వచ్చినా మేమున్నామంటూ అండగా నిలబడి మీకోసం పనిచేసే సిపిఐ(ఎం)ని గెలిపించాలన్నారు. ఎన్నికల సమయంలో ఓట్లకి డబ్బులు ఇచ్చి కొనుగోలు చేసి గెలిచిన తర్వాత ఏ పార్టీలో ఉంటారో కూడా తెలియని పరిస్థితిలో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఉన్నారు. నిరంతరం మీకోసం పనిచేసే సీపీఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతిని సుత్తి కొడవలి నక్షత్రం పై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ మాదినేని రమేష్, మండలకార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు, నాయకులు తన్నీరు క్రిష్ణార్జునరావు, ముదిగొండ అంజయ్య, సామినేని హనుమయ్య, వీరభద్రం, బీరవల్లి మోహన్‌రావు, రవీంద్ర, పెద్ద అంజి, రేసు నాగేశ్వరరావు, వల్లెబోయిన రామనాధం, బట్టు నరసింహారావు, నాయుడు చంద్రరావు, అబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

తాయిలాలకు లొంగి కేసీఆర్‌కు అధికారం ఇవ్వొద్దు

- ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి రంగారావు



నవతెలంగాణ-ఖమ్మం

రాష్ట్రంలో కేసీఆర్ ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ కేసీఅర్ నీ గద్దె దింపేందుకు సిద్ధంగా ఉన్నారని, ఇలాంటి పరిస్థితుల్లో ఎలాగైనా అధికారంలోకి రావడం కోసం కేసీఆర్ మనీ, మద్యం తప్పుడు ప్రచారాలకు పూనుకుంటున్నారని వీటికి లొంగి ఓటర్లు తిరిగి కేసీఆర్‌కు అధికారాన్ని కట్ట పెట్టవద్దని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఓటర్లను కోరారు. ఆదివారం ఖమ్మంలోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రజా పంథా ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ కార్యదర్శి ఝాన్సీ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ అనేక పథకాలని పేర్లు ప్రకటించి ప్రచారం చేశారని, వీటివల్ల ప్రజలకు ఏమి ఒరిగిందన్నారు. ప్రచారం ఎక్కువ చేసింది చాలా తక్కువ అని అన్నారు. మోడీకి నమ్మిన బంటుగా మారి మోడీ తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక విధానాలకు కేసిఆర్ అన్నివేళ అండగా ఉన్నారని ఆయన విమర్శించారు. అనంతరం ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు వి.మనోహర్రాజు ప్రజాపంద రాష్ట్ర నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, సివై పుల్లయ్య , ఆవుల అశోక్, నాయకులు కొల్లేటి నాగేశ్వరరావు రాయల రవికుమార్ మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా నాయకులు మంగతాయి, శిరోమణి, కే.శ్రీనివాస్, ఆజాద్, శోభ, వెంకటేష్, చందు, లక్ష్మణ్, ఏ. రామారావు, బల్లెపల్లి వెంకటేశ్వర్లు, మంద సురేష్, శ్రీనివాస్, దేవ్లా, ప్రేమ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

కారు టైర్లు ఊడిపోయాయి..షెడ్‌కు పంపిద్దాం

- కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనయ్య



నవతెలంగాణ-కామేపల్లి

కారు టైర్లు ఊడిపోయాయి.. కారును షెడ్‌కు పంపించాద్దాం అని కాంగ్రేస్ అభ్యర్థి కోరం.కనకయ్య అన్నారు. ఆదివారం కామేపల్లి మండలం పరిధిలోని బండిపాడు, బర్లగూడెం, పొన్నెకల్లు, సాతానిగూడెం, నారాయణపురం, రాజీవ్ నగర్ తండాలలో ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందన్నారు. కుటుంబ పాలనను గద్దేదించేందుకు ప్రజలు కసిగా ఉన్నారని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందేందుకు ప్రత్యేక కృషి చేస్తామని, ప్రజలకు అండగా ఉంటామని కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టిపిసి రాష్ట్ర నాయకులు రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, ఏపూరి మహేంద్ర కుమార్, పతే అహమ్మద్, ఎంపిటిసి లక్ష్మయ్య, జగదీశ్వర్‌రెడ్డి, అప్పన పిచ్చయ్య, అరెం రవి, మాలోతు సరిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ముమ్మరంగా వాహనాల తనిఖీ

- ఎస్సై సాయి కుమార్

నవతెలంగాణ-బోనకల్

ఎన్నికలు సమీపిస్తుండటంతో బోనకల్ ఎస్సై బొల్లెద్దు సాయికుమార్ వాహనాల తనిఖీ ముమ్మరం చేశారు. మండల పరిధిలోనే 22 గ్రామాలలో శనివారం రాత్రి తన సిబ్బందితో పెద్ద ఎత్తున వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ నెల 30వ తేదీన ఎన్నికల జరుగుతుండటంతో వాహనాల తనిఖీలను ముమ్మరం చేసినట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు. ఆంధ్ర - తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన బోనకల్ వత్సవాయి గ్రామాల మధ్య బోనకల్ బ్రాంచ్ బ్రిడ్జి వద్ద అంతరాష్ట్ర పోలీస్ చెక్ పోస్ట్ వద్ద పోలీస్ బందోబస్తును పెంచారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ ఎన్నికల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి వాహనాలను తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లకూడదన్నారు. ఎన్నికల సందర్భంగా అత్యంత సమస్యాత్మక గ్రామమైన గోవిందాపురం ఎల్ గ్రామంలో పోలీస్ పికెటింగ్ కొనసాగుతుందని చెప్పారు. ఎన్నికల నిబంధనలను ఎవరు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో ఎన్నికల ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. శాంతి భద్రతలకు ఆటంకం కలిగించిన వారి పట్ల ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల పూర్తయ్యే వరకు పోలీస్‌శాఖ నిత్యం అప్రమత్తంగా ఉంటుందన్నారు. మండలంలో ఎన్నికలు నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా జరిగేందుకు తాను, సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించడమే తమ ముందున్న ప్రధాన లక్ష్యం అన్నారు.

25 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-కల్లూరు

మండల పరిధిలోని పాయపూర్ గ్రామనీకి చెందిన 25 కుటుంబాలు కాంగ్రెస్ నుండి రమేష్, రాము, గౌస్ వీరభద్రం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం జడ్పీటిసి కట్టా అజయ్ కుమార్ కండువాలు కప్పి వారి పార్టీలోకి ఆహ్వానించినించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, ముచ్చవారం వైస్ ప్రెసిడెంట్ సరాబు వెంకటేశ్వరరావు, గౌస్, వీరభద్రం, రమేషు, రాము తదితరులు పాల్గొన్నారు.

పంపకాలు..పంచాయితీలు...

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

ఓటుకు రూ.3వేల పైనే..!

ఒక్కో ఓటుకు రూ.3వేల పైనే పంచుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో హాట్ సీట్లుగా ఉన్న పాలేరు, ఖమ్మంలో బుధవారం రాత్రికి రాత్రే పంపకాలు జోరందుకున్నాయి. పాలేరు నియోజకవర్గంలో ఓ పార్టీ ఓటుకు రూ.3వేల చొప్పున 70శాతం వరకు పంపకాలు చేసింది. ఇంకా డబ్బులు అందని వారికి గురువారం రాత్రి, శుక్రవారం కూడా పంపకాలు చేశారు. అయినప్పటికీ ఇంకా డబ్బులు అందలేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఇక్కడ ప్రధాన పార్టీలకు చెందిన ఒక అభ్యర్థి మాత్రమే డబ్బులు పంచగా మరో అభ్యర్థి ఆచీతూచీ వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యుల వైపు నుంచి డబ్బుల విషయంలో కొంత ఒత్తిడి ఆ అభ్యర్థిపై ఉన్నట్లు సమాచారం. ప్రత్యర్థికి దీటుగా డబ్బులు పంచటం సాధ్యమా? పంచినా ఫలితం ఉంటుందా? ఓటుకు ఎంత మొత్తం ఇవ్వాలి? ఎంతమందికి ఇవ్వాలి? సొంత పార్టీ వాళ్లతో పాటు తటస్థ ఓటర్లకు ఇద్దామా? ఇలా రకరకాల ఆలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఒక్కో పార్టీ ఒక్కో తీరుగా...

ఖమ్మం నియోజకవర్గంలో ప్రధాన పార్టీలో ఒకటి రూ.3వేలు, మరొకటి రూ.2వేల చొప్పున పంచుతున్నాయి. రూ.3వేలు పంచే పార్టీ తమ పార్టీయే అని భావిస్తున్న వారితో పాటు న్యూట్రల్ ఓట్లలో కొన్నింటికి మాత్రమే డబ్బులు ఇస్తున్నట్లు తెలుస్తోంది. కొన్నిచోట్ల అభ్యర్థి ఓటుకు రూ.2వేల చొప్పున ఇచ్చినా ఆ డివిజన్ కార్పొరేటర్ మరో రూ.వెయ్యి జత చేసి మొత్తం మూడువేలు పంచుతున్నారని సమాచారం. రూ.3వేలు ఇచ్చే పార్టీ ఓటర్లలో 60శాతం మందికే పంపిణీ చేస్తుండగా...రూ.2వేలు ఇచ్చే పార్టీ మాత్రం 80శాతం మందికి ఇస్తున్నట్లుగా తెలుస్తోంది.

వారం ముందే ఎందుకు..?

పెద్దమొత్తంలో డబ్బు దాచిపెట్టడం సమస్యగా మారింది. ఐటీ దాడులు కూడా విస్తృతం కావడంతో పంపకాలు త్వరగా పూర్తి చేయాలని అభ్యర్థులు వారం ముందుగానే డబ్బు పంపకాలు మొదలు పెట్టారు. ప్రచారం ముగిశాక చివరి రెండు రోజుల్లో పంచలేకపోతే మొదటికే మోసం వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా ఎప్పుడైనా పంచేదేగా..! అని పనికానిచ్చేస్తున్నారు. వారం రోజుల పాటు ఓటర్‌పై ఈ డబ్బుల ప్రభావం ఉంటుందా? లేదా? అనే సందేహాలు కూడా ఉన్నాయి. ఒకవేళ ఇలాంటి పరిస్థితే ఉంటే తిరిగి మళ్లీ ఓటుకు రూ.వెయ్యో రూ.500లు పంచాలనే యోచనలో అభ్యర్థులున్నట్లు తెలుస్తోంది. పోలీసుల ఊహకు కూడా అందకుండా రాత్రికి రాత్రే డబ్బుల పంపిణీ చేపట్టడం...70నుంచి 80శాతం పంపకాలు పూర్తవడంతో ఎన్నికల కమిషన్ అప్రమత్తమైంది. దాడులు నిర్వహించి ఒకటి, రెండు చోట్ల రూ.లక్షల్లో సీజ్ చేసింది.

పొత్తుల వ్యవహారం...పంపిణీల పంచాయితీ...

ఈ ఎన్నికల్లో పలు పార్టీలు ఇతర పార్టీలతో జత కట్టాయి. అటువంటి పరిస్థితుల్లో పోటీలో ఉన్న పార్టీ డబ్బులు మద్దతు తెలిపే పార్టీకి ఇచ్చిన చోట గొడవలు తలెత్తుతున్నాయి. తమను కాదని మద్దతు తెలిపే పార్టీకి ఇవ్వడంపై పోటీలో ఉన్న పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంపకాల్లో పక్షపాతం వహిస్తున్నారని మండిపడుతున్నారు. కొన్నిచోట్ల ఇటీవల పార్టీ మారిన నేతలు పంపకాల బాధ్యతలు చేపట్టారు. వారికి నచ్చిన వాళ్లకు ఇచ్చి మిగిలిన వాళ్లకు ఇవ్వకపోవడం కూడా వివాదాలకు దారితీస్తోంది. కొన్నిచోట్ల డబ్బులు అందలేదనే కారణంతో పార్టీ మారుతామని, లేదంటే ప్రత్యర్థి పార్టీకి ఓట్లు వేస్తామనే బెదిరింపులు కూడా మొదలయ్యాయి. ఖమ్మంలోని పలుచోట్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ డబ్బులు ఒకరికి అంది మరికొందరికి అందకపోవడంతో తన్నుకుంటున్న ఉదంతాలు సైతం చోటుచేసుకుంటున్నాయి. కొందరు గ్రామీణ ప్రాంత నాయకులు, కార్యకర్తలు ఈ ఎన్నికల్లో పంచమని ఇచ్చే డబ్బుల్లో కొంతమొత్తం పంచి, కొన్ని మిగిలించుకుంటున్నారు. పంచాయతీ, ఎంపీటీసీ ఎన్నికల్లో తాము పోటీ చేసినప్పుడు ఖర్చు చేద్దామనే ఎత్తుగడతో వ్యవహరిస్తున్నారు.

డబ్బులందకపోతే నిర్ధారించుకుని ఇస్తాం..!

డబ్బులు అందలేదని ఘర్షణలకు దిగొద్దని...సాధ్యమైనంత మేరకు అందరికీ ఇస్తామని అభ్యర్థుల తాలూకు వ్యక్తులు భరోసా ఇస్తున్నారు. డబ్బులు ఎవరికి అందలేదో నిర్ధారించుకున్నాక వారికి అందించేలా చర్యలు చేపడుతామని కబురు పెడుతున్నారు. అంతవరకు ఓపిక చేయాల్సిందిగా ఫోన్‌లు లేదా నేరుగా కలిసి హామీ ఇస్తుండటం గమనార్హం.

మహనీయుల త్యాగనిరతిని అందరూ పాటించాలి

కలెక్టరేట్‌లో రాజ్యాంగ దినోత్సవం

నవతెలంగాణ-పాల్వంచ



మహనీయుల త్యాగనిరతిని మనమందరం పాటించి ప్రభుత్వ ఉద్యోగులుగా సమాజానికి సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కలెక్టర్ కార్యాలయపు సమావేశ హాల్లో నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్యాగజనుల మన హక్కులను అవసరాలను ఆనాడే గుర్తించి స్వేచ్ఛగా జీవించడానికి రాజ్యాంగంలో పొందుపరిచారని చెప్పారు. సుదీర్ఘకాలం పరాయి పాలనలో ఉన్న మన భారత అవని ఇందులో మహనీయులు త్యాగాలపరితంగా మన దేశానికి స్వాతంత్రం లభించిన తదుపరిమానాన్ని మనం పరిపాలించుకోవడానికి రాజ్యాంగం అవసరమైందని అందుకు డ్రాఫ్ట్ కమిటీ చైర్మన్గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రియాంక భారత రాజ్యాంగ పీఠిక పరిరక్షణకు విశ్వాసం కంకణ బద్ధులై ఉంటామని సత్య నిష్ఠపూర్వకంగా ప్రమాణం చేస్తున్నామని అందరి చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ స్థానిక కలెక్షన్ మధుసూదన్ రాజు, డీఆర్ఓ రవీంద్రనాథ్, జెడ్పి సీఈవో విద్యులత, డిసిఓ వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బి ఈ.భీమ్లా, ఇరిగేషన్ ఈఈ అర్జున్, డిపిఓ రమాకాంత్, ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, ఉపాధి కల్పనాధికారి విజేత, టీఎస్ ఓ.రుక్మిణి, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూయ తదితర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు రేవంత్ రెడ్డి రోడ్ షో

నవతెలంగాణ-ఇల్లందు

పట్టణంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సోమవారం రోడ్ షో నిర్వహించనున్నారని డిసిసిబి మాజీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి మువ్వా విజయబాబు, మున్సిపల్ చైర్మన్ డివి తెలిపారు. జెకె ఏరియాలోని క్యాంప్ ఆఫీస్ లో ఆదివారం ఏర్పాటు చేసిన ఎన్నికల సమావేశంలో మాట్లాడారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్యలు పాల్గొంటారని తెలిపారు. ఇల్లందు, టేకులపల్లి ,కామేపల్లి గార్ల బయ్యారం మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



చారిత్రాత్మకమైన తీర్పుని ఇచ్చి కోరం కనకయ్యను గెలిపించాలి

- మున్సిపల్ చైర్మన్ డీవీ, టీడీపీ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ
- కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా టిడిపి ఆధ్వర్యంలో ర్యాలీ

నవతెలంగాణ-ఇల్లందు

కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చినటువంటి 6 గ్యారంటీలు పేద బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా ఉన్నాయని, నియోజకవర్గ ప్రజలు ఒక చారిత్రాత్మకమైన తీర్పుని ఇచ్చి కోరం కనకయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టిడిపి పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ అన్నారు. పట్టణంలో ఆదివారం టిడిపి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకన్న గెలుపు కొరకు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. భారీ ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ డివి,టిడిపి కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్ , సిపిఐ ఇల్లందు సెక్రటరీ బంధం నాగయ్య , దేవరకొండ శంకర్ గ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పింగళి నరేష్ పాల్గొన్నారు. ముద్రగడ వంశీ నాయకత్వంలో అధిక మొత్తంలో పాల్గొని సంపూర్ణ మద్దతుని తెలియజేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కోరం కనకయ్య గెలుపు కోసం పనిచేస్తున్నటువంటి ముద్రగడ వంశీకి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నాడు ప్రత్యర్థులు.. నేడు మిత్రులు

నాయకులు నటిస్తున్నారు.. కార్యకర్తలు జీవిస్తున్నారు

నేడొక జెండా రేపొక జెండాతో రెండు చోట్ల ఓటర్లు

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

గత సాధారణ ఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి తాటి వెంకటేశ్వర్లు, మహా కూటమి తరపున మెచ్చా నాగేశ్వరరావు ప్రత్యర్థులుగా పోటీలో వున్నారు. నాడు తాటిపై మెచ్చా విజయం సాధించగా తాటి పార్టీ మారి కాంగ్రెస్ లోకి వెళ్లి ఇప్పుడు జరునున్న ఎన్నికల్లో టికెట్ ఆశించి రాకపోవడంతో మళ్ళీ బీఆర్ఎస్‌లోకి రావడంతో నాటి శత్రువులే నేడు మిత్రులుగా మారునారు. రాజకీయంలో శాశ్వత మిత్రులు శాశ్వత శత్రువులు ఉండరు అనేది చాలా చోట్ల వింటాము. కానీ చాలా అరుదుగా చూస్తుంటాము. అది ఎక్కువగా ఎన్నికల సమయంలో చూస్తుంటాము. అలాంటి వింత సంఘటనలు అన్ని అశ్వారావుపేట నియోజక వర్గంలో ప్రత్యక్షంగా ప్రజలు చూస్తున్నారు.

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో ప్రధానంగా తాటి వెంకటేశ్వర్లు, సున్నం నాగమణి, జారే అదినారయణ టిక్కెట్ కోసం పోటీ పడి ఎవరికి వారు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలతో వారి ఫొటోలు కర పత్రాల్లో ముద్రించుకోని అన్ని మండలాల్లో ప్రతి గ్రామంలో ఇంటి ఇంటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. చివరకి జారే ఆదినారాయణకి టికెట్ రావడంతో సున్నం నాగమణి, తాటి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్‌లోకి వెళ్లడంతో మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి గ్రామాల్లో ప్రచారం చేస్తారా నిన్న మొన్నటి వరకు హస్తం గుర్తుకు ఓటు వేయాలని అడిగిన వారు ఇప్పుడు కారు గుర్తుకు ఓటు వేయాలని అడిగితే సామాన్య ప్రజలు ఎలా స్పందిస్తారని పలువురు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వీరి తీరు ప్రజల్లో అయోమయానికి గురి చేస్తుంది.



ఇది గమనించిన సామాన్య ప్రజలు, ఓటర్లు కూడా రాత్రి ఒక పార్టీ కండువా, పగలు మరో పార్టీ కండువా వేసుకొని మీటింగ్‌కి వెళ్తున్నారు. రాజకీయంలో లీడర్లు నటిస్తే ఆ నటనలో మేము జీవిస్తాము అంటూ ఓటర్లు కూడా రాజకీయ ఆట ఆడుకుంటున్నారు. ఏది ఏమైనా బీఆర్ఎస్ పార్టీలో ఒకే ఒక్కడు మెచ్చా నాగేశ్వరావు ఉండటం నాకు నేనే సాటి నాకు ఎవ్వరూ లేరు పోటీ అని ఏక చక్రాధి పతిగా టికెట్ సాధించి ప్రచారం చేసుకుంటూ పోతున్న సమయంలో ఒక్కసారే కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు బలమైన నాయకులు వచ్చి కారు ఎక్కడంతో కారు పార్టీ విజయం సాధిస్తుందా లేక వర్గ విభేదాలతో ఎవరికి వారే అన్నట్లుగా ఉంటారా వేచిచుద్దాం.

ఇన్ని రోజులు వారి కోసం జెండాలు మోసి గ్రామాల్లో తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అడిగిన గ్రామాల్లో లీడర్లు ఇప్పుడు పార్టీ మారి వెళ్లి మరొక పార్టీకి ఓటు వేయాలని అడిగితే ఓటర్లు ఎలా స్పందిస్తారో అని, కనీసం పది రోజులు కూడా గడవకముందే వేరే జెండా ఎలా వేసుకొని ప్రజల్లోకి వెళ్ళ లేక కొందరు అటు ఇటు పోలేక నిశ్శబ్దంగా వున్నారు. లీడర్లు మారితే అభివృద్ధి కోసం అని చెప్పుకుంటున్నారు. దానికి మేము ఏమి తక్కువ తినలేదు అని ఓటు వేసే ఓటర్లు కూడా ఎవరు 400 కూలీ ఇస్తే వారి మీటింగ్ కు వెళుతున్నామని గ్రామాల్లో వున్న నాయకులుకు చెపుతూ రెండు పార్టీలు ప్రచారల్లో పాల్గొంటూ ఎవరు గెలిస్తే వారికే ఓటు వేసామని వారి పక్కన చేరి జై కొడుతూ రాజకీయ చదరంగంలో సామాన్యులు కూడా ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ పొలిటికల్ గేమ్ ఆడుకుంటున్నారు.

నవతెలంగాణ 04
ఖమ్మం
సోమవారం | నవంబర్ 27 2023 | www.navatelangana.com

పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ చిరుమర్రిలో ప్రచారం

నవతెలంగాణ-ముదిగొండ



మధిర నియోజకవర్గ సిపిఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపును కాంక్షిస్తూ మండల పరిధిలో చిరుమర్రిలో ఆదివారం రాత్రి సిపిఐ(ఎం) కార్యకర్తలు ఇంటింటికి విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేస్తూ పాలడుగు భాస్కర్ ఎన్నికల గుర్తు సుత్తి కొడవలి నక్షత్రంపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల నాయకులు కోలేటి ఉపేందర్, గ్రామశాఖ కార్యదర్శి సామినేని రామారావు, నాయకులు బండి శేఖర్, కత్రం గురవయ్య, చావగాని మాధవరావు, మోర రామకృష్ణ, నెర్సుల వీరబాబు, జయరాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

భూక్యా వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-వైరాటౌన్



సిపిఐ(ఎం) వైరా అసెంబ్లీ అభ్యర్థి భూక్యా వీరభద్ర విజయాన్ని కాంక్షిస్తూ వైరా మున్సిపాలిటీ పరిధిలోని లీలా సుందరయ్య నగర్‌లో ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి భూక్యా వీరభద్రం ఎన్నికల కరపత్రాన్ని, ఈవీఎం బ్యాలెట్ నమూనా పత్రాన్ని పంపిణీ చేస్తూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చట్టసభలలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉండాల్సిన అవసరాన్ని, వివరిస్తున్నారు. కష్టజీవుల కోసం పోరాడుతున్న భూక్యా వీరభద్రంను గెలిపించడం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని, ప్రజలు ఆలోచించి సిపిఐ(ఎం) అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల రజిత, మల్లెంపాటి ప్రసాదరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, తోట కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

కాపులంతా ఐక్యం కావాలి

మున్నూరుకాపు పట్టణ కార్యదర్శి కందికొండ సత్యనారాయణ

నవతెలంగాణ-నేలకొండపల్లి



కాపులంతా తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమించేందుకు ఐక్యం కావాలని మున్నూరు కాపు నేలకొండపల్లి పట్టణ కార్యదర్శి కందికొండ సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం మున్నూరు కాపు కార్తిక వన సమారాదన మహోత్సవాన్ని పెండ్యాల వైద్యనాథ్ బాబు తోటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాపు మహిళలంతా జమ్మి చెట్టుకి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఆడుతూ పాడుతూ సరదాగా గడిపారు. యువతీ యువకుల పాటలు డాన్సులతో ఉత్సాహపరిచారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు మారిసెట్టి వెంకటేశ్వరరావు, కనపర్తి నాగేందర్, పట్టణ ఉపాధ్యక్షుడు గుండా బ్రహ్మం, నాయకులు బ్రహ్మారపు ఉదయ భాస్కర్, మురిచెట్టు రామచంద్రన్, తోట నరసింహారావు, ఏనుగుల శీను, తోట భాను, మారిశెట్టి వెంకటేశ్వర్లు, తోట శ్రీను, గణపతి నాగేందర్, ఆకుల వెంకయ్య, కందికొండ సాయిహితేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-కామేపల్లి

కామేపల్లి మండల పరిధిలోని మచ్చర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో రాంరెడ్డి గోపాల్‌రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ మా కాలనీలో కనీసం సిసి రహదారులు, అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక పోవడంతో విరక్తి చెంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్యను గెలిపించేందుకు ప్రత్యేక కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో టిపిసి రాష్ట్ర నాయకులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అప్పన్న పిచ్చయ్య, కోలా వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ జగన్నాథరెడ్డి, ఏపూరి మహేంద్ర కుమాం, సత్యం, చలా .వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మధిర



సిపిఐ(ఎం) మధిర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కామ్రేడ్ పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ మధిర రూరల్ కృష్ణాపురం,పట్టణం ఎస్సీ కాలనీలో ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు. కార్మికుల ,కర్షకుల, వ్యవసాయ కూలీల, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడుతున్న పాలడుగు భాస్కర్ఎన్నికల గుర్తు అయిన సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని గడపగడపకు తిరుగుతూ ఓటర్లను లిఅభ్యర్థించారు. ఈ ప్రచారాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు జే.వెంకటేష్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణ వెంకటేశ్వరరావు, శీలం నరసింహారావు పట్టణ కార్యదర్శి మండల ఫణీంద్ర కుమారి, గ్రామపంచాయతీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గార్య పాండు, బిల్డింగ్ వర్కర్స్ గౌరవాధ్యక్షులు ఆది వెంకటేశ్వర్లు (పెద్దబ్బాయి) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దాల ప్రభాకర్,శాఖ కార్యదర్శి లితేజావత్ నాగేశ్వరావు బుక్యా నాగేశ్వరరావు ఫిలిప్స్, పి.సుధాకర్, పైళ్ళ గణపతి రెడ్డి, పొట్ట యాదమ్మ మరల సంఘ పెద్దమ్మ లక్ష్మీ మణెమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే వారికి అండగా నిలవండి

• ఎంపీ బండి పార్థసారధిరెడ్డి

నవతెలంగాణ-తల్లాడ



అభివృద్ధి చేసే వారికి అండగా నిలవండి అంటూ ఎంపీ బండి పార్థసారధిరెడ్డి ఆదివారం మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారధిరెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా సత్తుపల్లి ఎమ్మెల్యేగా సండ్ర వెంకట వీరయ్య పని విధానాన్ని చూసి కారు గుర్తుకు ఓటు వేసి సండ్ర వెంకట వీరయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండి అత్యధిక మెజార్టీతో సండ్రను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీ బండి పార్థసారధిరెడ్డికి గ్రామస్తులు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నోట్ల కట్టల సంచులు కాంగ్రెస్ విజయాన్ని ఆపలేవు

మధిర బైక్ ర్యాలీలో పాల్గొన్న తుమ్మల, పొంగులేటి

నవతెలంగాణ-మధిర

బీఆర్ఎస్ నోట్ల కట్టల సంచులు కాంగ్రెస్ విజయాన్ని ఆపలేవని, డిసెంబర్ 3న వెలువడే ఫలితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాబోతున్నదని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. మధిర పట్టణంలోని డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. అంతకుముందు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క విజయాన్ని కాంక్షిస్తూ మధిర నియోజకవర్గంలో ఆదివారం జరిగిన బైక్ ర్యాలీలో వారు పాల్గొన్నారు. సత్తుపల్లి నుంచి ప్రారంభమై వచ్చిన బైక్ ర్యాలీకి ఎర్రుపాలెం మండలం గుంటుపల్లి గోపారం గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు.



కొఠారి వెంకటమ్మకి నివాళులు

నవతెలంగాణ-మధిర

మధిర మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు కొఠారి రాఘవరావు మాతృమూర్తి కొఠారి వెంకటమ్మకి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ లోక్ సభ పక్షనేత నామ నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం జీలుగుమాడు గ్రామంలో రాఘవరావు నివాసంలో జరిగిన వెంకటమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన వారు అక్కడ ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చల్లా పెద్ద లక్ష్మికి నివాళులు

నవతెలంగాణ-తల్లాడ

తల్లాడ పట్నానికి చెందిన చల్లా పెద్ద లక్ష్మి (52) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్.వీర మోహన్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు షేక్ యూసఫ్, పోయిరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డి.భద్రరాజు, టౌన్ ప్రెసిడెంట్ జివిఆర్, ఏడుకొండలు, శ్రీను, క్రాంతి, నాని, మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

యాసంగిలో మొక్కజొన్న సాగు నిల్


- సాగర్ నీటి సమస్య

పాపం ప్రభుత్వానిదా? ప్రతిపక్షానిదా?

- యాసంగిలో మొక్కజొన్న పంట సాగు లేనట్లే..!

- అన్నదాతలకు రూ.102 కోట్లు నష్టం

నవతెలంగాణ - బోనకల్



ఈ ఏడాది యాసంగిలో మొక్కజొన్న పంట సాగు లేనట్లే. దీనికంతటికీ కారణం ప్రభుత్వం సాగర్ నీటిని విడుదల చేయకపోవటమే. సాగర్ నీటిని విడుదల చేయకపోవటం వల్ల ఈ ఏడాది అన్నదాతలకు మొక్కజొన్న పంట ద్వారా సుమారు రూ.102 కోట్లు నష్టం వాటిల్లింది. ఈ నష్టానికి కారణం ప్రభుత్వానిదా? మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్కదా? ఎవరు సమాధానం చెప్పాలని రైతులు ప్రశ్నిస్తున్నారు.

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం సాగర్ నీటి ఆధారంగా వ్యవసాయం సాగుతుంది. బోనకల్ బ్రాంచ్ కెనాల్ పరిధిలోని బోనకల్ మండలంతో పాటు మధిర, చింతకాని మండలాల అన్నదాతల పొలాలు కూడా ఉన్నాయి. యాసంగిలో ప్రతి సంవత్సరం బోనకల్ మండలంలో 16 వేల నుంచి 17 వేల ఎకరాల వరకు మొక్కజొన్న పంటను సాగు చేస్తారు. బోనకల్ బ్రాంచ్ కెనాల్ ద్వారా సాగర్ నీరు ఆధారంగానే ఈ మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నారు. ఈ ఏడాది వ్యవసాయ సీజన్ ప్రారంభం కాగానే అక్టోబర్ 13న సాగర్ నీటిని విడుదల చేసి కేవలం రెండు రోజులకే బంద్ చేశారు. మరల రెండు రోజుల క్రితం సాగర నీటిని విడుదల చేశారు. కాని ఇప్పటికే పత్తి పంట సగానికి పైగా సాగర్‌నీటి సమస్యతో దెబ్బ తిన్నది. నవంబర్‌లోనే అన్నదాతల పత్తి పంటను పీకి వేసి మొక్కజొన్న పంటను సాగు చేస్తారు. మండల వ్యాప్తంగా 22 గ్రామాలలో సాగర్ నీటి ఆధారంగానే మొక్కజొన్న పంటను సాగు చేయడం ద్వారా ప్రతి ఏడాది అన్నదాతకు సుమారు రూ. 102 కోట్ల ఆదాయం వస్తుంది. మండల పరిధిలోని అత్యధికంగా ముష్టికుంట గ్రామంలో సుమారు 2,500 ఎకరాలలో మొక్కజొన్న పంటను సాగు చేస్తారు. మండల వ్యాప్తంగా సుమారు 17వేల ఎకరాలలో మొక్కజొన్న పంటను సాగు చేయగా ఒక్కొక్క ఎకరానికి 30 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ఈ విధంగా 17వేల ఎకరాలకు గాను 5 లక్షల 10 వేల క్వింటాల దిగుబడి వస్తుంది. ఒక్కొక్క క్వింటా ప్రస్తుతం రూ 2,000 ధర ఉంది. క్వింటా 2,000 రూపాయల చొప్పున 5 లక్షల 10 వేల క్వింటాలకు గాను మొత్తం రూ. 102 కోట్ల ఆదాయం వస్తుంది. ఈ ఏడాది ప్రభుత్వం సాగర్ నీటిని విడుదల చేయకపోవడంతో మొక్కజొన్న అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. ఈ నష్టం పాపం ఎవరిది. ప్రభుత్వానిదా? మధిర ఎమ్మెల్యేగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కదా? రైతులు ఆలోచించుకోవాలి. బోనకల్ మండల అన్నదాతలు మొక్కజొన్న పంటను సాగు చేయకపోవడం వలన దానిపై ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కార్మికులు కూడా పనులు దొరకక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాదాపు మండల వ్యాప్తంగా పత్తి తీత పనులు 80 శాతం వరకు పూర్తయింది. మండలంలో సుమారు మరో 20 శాతం వరకు మాత్రమే పత్తి తీత పనులు ఉన్నాయి. పత్తి తీత పనులు పూర్తయిన తర్వాత వ్యవసాయ కార్మికులకు ఒక్కసారి నా పంట సాగు ద్వారా పనులు దొరుకుతాయి. మొక్కజొన్న పంట సాగు చేయకపోవడంతో ప్రస్తుతం వ్యవసాయ కార్మికుల ఉపాధి పరిస్థితి ఏమిటి? వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్న కూలీలకు వ్యవసాయ పనులు దొరకకపోతే వారి కుటుంబ పోషణ ఏ విధంగా జరగాలి. దీనికంతటికీ ప్రధాన కారణం సాగర్ నీటి సమస్య. ఈ సాగర్ నీటి సమస్యకు కారణం ఎవరనేది రైతులు ప్రజలు ఆలోచించకపోతే భవిష్యత్తులో అన్నదాతలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా అన్నదాతలు వాస్తవ పరిస్థితులను పరిశీలించకపోతే భవిష్యత్తులో వ్యవసాయం ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది. గతంలో ఇదే మండలంలో సాగునీటి సమస్యతో రాయన్నపేట అన్నదాతలు క్రాఫ్ హాలిడే ప్రకటించిన సంగతిని ఒక్కసారి అన్నదాతలు గుర్తుకు తెచ్చుకోవాలి. గతంలో మధిర ఎమ్మెల్యేలుగా ఉన్న బోడేపూడి వెంకటేశ్వరరావు, కట్ట వెంకట నరసయ్యల కాలంలో సాగర్ నీటి సమస్య ఎందుకు రాలేదు. ప్రస్తుతం సాగర్ నీటి సమస్యతో పంటల ఎందుకు ఎండిపోతున్నాయో రైతులు, వ్యవసాయ కార్మికులు ఆలోచించుకోవాలి.

c m y k

తమ్మినేని విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

పాలేరు సీపీఐ(ఎం) అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని పలు గ్రామాల్లో సీపీఐ(ఎం) శ్రేణులు ఆయా గ్రామాల శాఖల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి నిజాయితీపరులకే పట్టం కట్టాలని, 50 ఏళ్లుగా జెండా మార్చని తమ్మినేనికే ఓటు వేయాలని, తమ్మినేని నిజాయితీని, ఎర్రజెండా చరిత్రను ప్రజలకు తెలుపుతూ ఈవీయంలో ఐదవ నెంబర్‌లో ఉన్న సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రశ్నించే గొంతును చట్టసభల్లోకి పంపించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రజలకి తెలుపుతూ ప్రచారం చేశారు. తమ్మినేని గెలిస్తే ప్రజలు గెలిచినట్లేనని నిజాయితీ ముందు, ధన రాజకీయాలు ఓడిపోతాయని ప్రజలకు వివరించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు డాక్టర్ బత్తినేని వెంకటేశ్వరరావు, సిద్ధినేని కోటయ్య, తమ్మినేని తనయుడు సంఘమిత్ర, నంద్ర ప్రసాద్, ఊరడీ సుదర్శన్‌రెడ్డి, పి.సంగయ్య, పి.మోహన్‌రావు, తోట పెద్ద వెంకట రెడ్డి, నందిగామ కృష్ణ, యండపల్లి వెంకట్రామయ్య, యామిని ఉపేందర్, పెండ్యాల సుమతి, తమ్మినేని వెంకట్రావు, పొన్నం వెంకట రమణ, అద్దంకి తిరుమలయ్య, కారుమంచి గురవయ్య, పొన్నం మురళి, భాస్కరరావు, కుక్కల సైదులు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో కాంగ్రెస్ శ్రేణుల మోటారుసైకిలు ర్యాలీ

- ర్యాలీలో భట్టి, తుమ్మల, పొంగులేటి

నవతెలంగాణ-సత్తుపల్లి

సత్తుపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం భారీగా మోటారు సైకిలు ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క, మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. సత్తుపల్లి పట్టణ శివారులో సాయి బాలాజీ ఫంక్షన్‌హాలు నుంచి ఈ మోటారుసైకిలు ర్యాలీ ప్రారంభమై వేంసూరు మండలం మర్లపాడుకు జరిగింది. ఈ సందర్భంగా భట్టి, తుమ్మల, పొంగులేటి రానున్నది కాంగ్రెస్ రాజ్యమని, సత్తుపల్లిలో డాక్టర్ రాగమయిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ ఛైర్మెన్ నున్నా రామకృష్ణ, ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైరా కాంగ్రెస్ అభ్యర్థి రాందాస్ నాయక్ గెలిపించండి

సీఎల్పీ నేత భట్టి, మాజీ మంత్రి తుమ్మల, మాజీ ఎంపీ పొంగులేటి

నవతెలంగాణ-వైరాటౌన్

వైరా అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం వైరాలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం స్థానిక పరుచూరి ఫంక్షన్ హాల్ నందు కాంగ్రెస్, సిపిఐ, తెలుగుదేశం పార్టీల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ను ముట్టుకున్నా, కరెంటును పట్టుకున్నా కెసిఆర్ మాడిపోతాడని, ఉచిత కరెంటు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, ఆ పేటెంట్ కాంగ్రెస్ మాత్రమే ఉందని అన్నారు. సొమ్ము ఒకరిది, సోకు ఒకరిది అన్నట్టుగా ఉచిత కరెంటు తాను ఇస్తున్నానని కేసీఆర్ చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ డబ్బు రాజకీయాలకు, నోట్ల కట్టల సంచులకు వైరా ప్రజలు లొంగరని, డబ్బు సంచులతో ఓటర్లను కొనాలని చూస్తున్న కేసీఆర్‌ను ఓడిద్దామని, రాష్ట్ర విభజన జరిగినప్పటి నుంచి ఇప్పటివరకు వైరాలో బిఆర్ఎస్ గెలిచింది లేదని, ఈ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ గెలవదని, గెలవనివ్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

వైరాలో బీఆర్ఎస్‌కు గెలిచే దమ్ముందా?

మాజీ ఎంపీ పొంగులేటి

నవతెలంగాణ-వైరా

30 వ తేదీన జరగనున్న ఎన్నికల్లో వైరా సీటు గెలిచే దమ్ము బిఆర్ ఎస్ పార్టీకి ఉందా అని మాజీ ఎంపి, పాలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్ చేశారు. ఆదివారం వైరా పరుచూరి గార్డెన్స్ నిర్వహించిన వైరా నియోజక వర్గ కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు, మధిర అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్కలు వైరా నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా లో 10 స్థానాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం తథ్యం అని శ్రీనివాసరెడ్డి ధీమా వ్యక్తంచేశారు. 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతామని వివరించారు. బిఆర్ఎస్ డబ్బు రాజకీయాలకు వైరా ప్రజలు లొంగబోరని అన్నారు. ఈ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ బిఆర్ఎస్ అభ్యర్థులను గెలవనీయ బోమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ స్థానిక నాయకులు బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, శీలం వెంకట నర్సిరెడ్డి, వివిధ మండలాల నాయకులు సీపీఐ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మతోన్మాద శక్తులను ఓడించాలి



- 'కుంభకోణాల' కాంగ్రెస్‌కు ఓట్లు అడిగే హక్కు లేదు

- మాయమాటలతో మోసం చేస్తున్న బీఆర్ఎస్

- పోరాట యోధుడు భాస్కర్ ను అసెంబ్లీకి పంపండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని

నవతెలంగాణ-చింతకాని

దేశంలో రాజ్యాంగాన్ని, లౌకికతత్వాన్ని ధ్వంసం చేస్తూ కుల, మతాల పేరుతో ప్రజలపై దాడి చేస్తున్న మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న సీపీఐ(ఎం) మధిర అభ్యర్థి పాలడుగు భాస్కర్‌కి అత్యధిక ఓట్లు వేసి అసెంబ్లీకి పంపించాలని కోరారు. మండల పరిధిలోని రేపల్లెవాడ, పాతర్లపాడు, నాగులవంచ గ్రామాల్లో పార్టీ అభ్యర్థి పాలడుగు భాస్కర్‌తో కలిసి ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతినేని మాట్లాడుతూ ..దేశం అత్యంత పేదరికంలో కూరుకుపోవడానికి, అనేక కుంభకోణాలు చేసి దేశాన్ని దివాళా తీయించిన కాంగ్రెస్‌కు ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి పదేండ్లు అయినా, ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయకుండా ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేస్తోందని విమర్శించారు. సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన భట్టి నాలుగేళ్ళు జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్న కమల్ రాజు మధిరలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, కష్టజీవుల హక్కులు, అన్ని వర్గాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలే ఊపిరిగా వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అభ్యర్థి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. కార్మికులు శ్రామికులు పక్షాన నిలిచింది ఎల్లవేళలా ఎర్రజెండనేనన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు వంగూరి రాములు, సీపీఐ(ఎం) సీనియర్ జిల్లా నాయకులు సామినేని రామారావు, మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు,మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకి రాములు, తోటకూరి వెంకట నరసయ్య, ఆలస్యం రవి,మునుకుంట్ల సుబ్బారావు, కాటబత్తిని వీరబాబు, పంగా గోపయ్య, కిరణ్ బాబు, హిమామ్, బల్లి వీరయ్య మండల సీనియర్ నాయకులు కొండ్రు జానకి రామయ్య, నాగులవంచ ఎంపిటిసి మునుకుంట్ల నాగరత్నం, ఉపసర్పంచ్ యరదేశి వినోద నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓట్ల కోసం వేషాలు



- అవినీతి సొమ్ముతో ఓట్లను కొనుగోలు

- కారేపల్లిలో భూక్యా వీరభద్రం ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-కారేపల్లి

పేదలు కష్టాలలో ఉంటే అండగా లేనోళ్లు ఓట్ల కోసం వేషాలేసుకోని వస్తుంద్రని సీపీఎం వైరా వియోజవర్గ అభ్యర్థి భూక్యా వీరభద్రం విమర్శించారు. ఆదివారం కారేపల్లి మండలంలో మోటర్ సైకిల్ ర్యాలీ, ఇంటింట ప్రచారాన్ని సాగించారు. చీమ్లాతండా నుండి ప్రారంభమైన ప్రచారం పాతకమలాపురం, కొత్త కమలాపురం, దుబ్బతండా, మేకలతండా, భజ్యాతండా, తొడితలగూడెం, టేకులగూడెం, రేలకాయలపల్లి, తవిసిబోడు, చింతలతండా, నానునగర్‌తండా, చీమలపాడు, పాటిమీదిగుంపు గ్రామాలలో ప్రచారం సాగింది. ఓటర్లను కలుస్తూ సాధక బాధలలో తోడున్నవాడిని అదరించండి అని కోరారు. ఈసందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ పోడు కోసం పోరాటం చేస్తుంటే రానోళ్ళు, ప్రభుత్వ పథకాలు పెద్దలు కొట్టుక పోతున్న ప్రశ్నించనోళ్లు, పేదల దగ్గరుండి సమస్యలు పరిష్కరించనోళ్లు ఓట్లు రాగానే ఇండ్లలోకి ఊడి పడి బేరాలు సాగిస్తున్నారన్నారు. అవినీతి సొమ్ముతో ఓట్లను కొనుగోలు చేసే నాయకులను నమ్మవద్దని వారు మనలను నట్టేట ముంచుతారన్నారు. ఇప్పటికే ఉచితంగా ఇవ్వాల్సిన ప్రభుత్వ పథకాలు అమ్ముకున్నారని, రాబోయో కాలంలో మరిన్ని అమ్మకాలు సాగిస్తారని విమర్శించారు. పేదల సమస్యలు పట్టనే కాంగ్రెస్, బీఆర్ఎస్ లు ప్రజలను ఓట్లు అడిగే హక్కులేదన్నారు. నిత్యం ప్రజల వెంటే ఉండి ప్రజలను నిర్భంధాలను నుండి రక్షించిన, పేదల సమస్యలు పరిష్కార మార్గం చూపిన సీపీఎంను గెలిపించి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి, అవినీతిలేకుండా పథకాల అమలుకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్, జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర నాయకులు వజ్జా రామారావు, దాసరి మల్లయ్య, మద్దెల నాగయ్య, దారావత్ సైదులు, యనమగండ్ల రవి, కే.ఉమావతి, ముండ్ల ఏకాంబరం, వల్లభినేని మురళి, సైదులు, పాపినేని నాగేశ్వరావు, అన్నారపు కృష్ణ, వడ్డె రవి, మాలోత్ రాంకోటి, కొండెం వెంకటేశ్వర్లు, పల్లబోయిన కొండలరావు, ఎరిపోతు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిని జిల్లానే కాదు... గ్రేటరూ చేస్తాం

- ఐటీ టవర్ ఏర్పాటుకు కృషి

- సింగరేణి ఛైర్మెన్ శ్రీధర్‌ను తీసుకొచ్చి బాధితుల సమస్యలు వినిపిస్తా

- సామాజిక అవసరాలకు సొంతంగా యేటా రూ. 10నుంచి రూ. 12కోట్లు వరకు

- ప్రజల మనిషి సండ్రను గెలిపించండి

- విలేకర్లతో ఎంపీ డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి

నవతెలంగాణ-సత్తుపల్లి



బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ వస్తుంది. ప్రభుత్వం ఏర్పడగానే ముఖ్యమంత్రిని ఒప్పించి మరీ సత్తుపల్లిని జిల్లాగా చేయడం జరుగుతుందని రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి అన్నారు. దీంతో పాటు అటు రేజర్ల, ఇటు గంగారం వరకు చుట్టుపక్కల గ్రామాలను కలుపుకుంటూ సత్తుపల్లిని గ్రేటర్ చేయాలనే ఆలోచన ఉందని డాక్టర్ బండి అన్నారు. ఆదివారం ఆయన గంగారం సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాలలో విలేకర్లతో మాట్లాడారు. వేంసూరు, మర్లపాడు గ్రామాలను కలుపుతూ మండల కేంద్రం ఏర్పాటుకు కృషి జరుగుతుందన్నారు. సత్తుపల్లి ప్రాంత యువతకు ఉపాధి కల్పించే కార్యక్రమంలో భాగంగా ఐటీ టవర్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం ప్రకటించిన విధంగా సత్తుపల్లిలో శిల్పారామం ఏర్పాటు జరుగుతుందన్నారు. వెంగళరావునగర్‌లో స్విమ్మింగ్‌పూల్‌ను నిర్మిస్తామన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆ సంస్థ సీఎండీ శ్రీధర్‌ను సత్తుపల్లికి తీసుకొచ్చి ఇక్కడి ప్రజలు పడుతున్న సమస్యలను ఆయనకు స్వయంగా చూపించి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని డాక్టర్ బండి స్పష్టం చేశారు. సామాజిక అవసరాల రూపకల్పనకు హెటిరో సంస్థల ఆదాయం నుంచి యేటా రూ.10 నుంచి 12కోట్ల వరకు ఖర్చు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ప్రారంభానికి సిద్ధంగా రూ. 4కోట్లతో బ్రిటిష్ తరహా లైబ్రరీ

సత్తుపల్లిలో రూ. 4కోట్లతో బ్రిటిష్ తరహా లైబ్రరీని సొంత నిధులతో నిర్మాణం చేపట్టి పూర్తి చేయడం జరిగిందని ఎంపీ డాక్టర్ బండి తెలిపారు. అలాగే తాను పుట్టిన ఊరిలో జూనియర్ కళాశాల లేనందున సొంత నిధులతో తన తల్లిగారి పేరున అధునాతన హంగులతో కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేశామన్నారు. సత్తుపల్లిలో చదివిన ఎస్‌బీఎస్ జూనియర్ కళాశాల శిథిల దశకు చేరుకోవడంతో సొంత నిధులతో త్వరలో నిర్మాణం చేపట్టనున్నామన్నారు. కల్లూరులో బస్టాండ్ ఏర్పాటు, పెనుబల్లి, వేంసూరు-మర్లపాడుల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అలాగే వేంసూరులో బస్టాండ్ ఏర్పాటు చేస్తానని డాక్టర్ బండి చెప్పారు.

ప్రజల మనిషి సండ్రను గెలిపిస్తే సత్తుపల్లికి ఉజ్వల భవిష్యత్తు

ప్రజల మనిషి, నిత్యం ప్రజల కోసం పరితపించే శ్రామికుడు సండ్ర వెంకటవీరయ్యను గెలిపించుకోవడం ద్వారా సత్తుపల్లికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంపీ బండి తెలిపారు. ఇప్పటికే గెలుపు డిసైడ్ అయినప్పటికి మెజారిటీ ఎక్కువగా ఇవ్వడం ద్వారా సండ్రను సత్తుపల్లి ప్రజలు మంత్రి హోదాలో చూసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ అవకాశాన్ని ప్రజలు విజ్ఞతతో ఆలోచన చేసి సండ్రను గెలిపించాలని కోరారు.

బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన విలేకరికి ఆపన్నహస్తం అందించిన ఎంపీ డాక్టర్ బండి

ఇటీవల నాలుగు రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రి చికిత్స పొందుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న సాక్షి రూరల్ విలేకరి సాంబశివరావుకు సుమారు రూ. 6లక్షల వరకు ఖర్చయ్యే అవకాశం ఉంది. విషయాన్ని విలేకర్లు డాక్టర్ బండి దృషికి తీసుకురాగానే వెంటనే స్పందించారు. అప్పటికప్పుడే తమ సంస్థ ఇన్సూరెన్స్ ద్వారా ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి వైద్యానికి అయ్యే ఖర్చును పూర్తిగా హెటిరోనే భరిస్తోందని హామీ ఇచ్చారు. విలేకరిని ఆదుకున్న బండికి పాత్రికేయులు కృతజ్ఞతలు తెలిపారు.



సమస్యలపై పోరాడే యర్రా శ్రీకాంత్‌కి ఒక్క అవకాశం ఇవ్వండి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

నిత్యం ప్రజా, కార్మికుల సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి యర్రా శ్రీకాంత్‌కి ఒక్క అవకాశం ఇవ్వండనీ సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ పిలుపునిచ్చారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థానిక త్రీ టౌన్ ప్రాంతంలోని గుమస్తాల సంఘం భవనంలో కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు అధ్యక్షతన జరిగిన బూత్ కమిటీల సమావేశంలో వెంకట్ మాట్లాడారు. నేడు జరుగుతున్న ఎన్నికలు డబ్బున్న వ్యక్తుల మధ్య... ప్రజల కోసం పనిచేసే వ్యక్తి మధ్యన అన్నారు. పోటీ చేసే ప్రతి ఒక్కరు డబ్బుని నమ్ముకుని పోటీ చేస్తున్నారని అన్నారు. ఎర్ర శ్రీకాంత్ గెలిస్తే ప్రజలే గెలుస్తారు... ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఎర్ర శ్రీకాంత్ మాట్లాడుతూ.. గత నలభై సంవత్సరాల నుంచి ప్రజా ఉద్యమాలలో పని చేస్తూ ఎత్తిన జెండాని విడవకుండా సిపిఎం జెండాతోనే నేనున్నానని అన్నారు. మిగతా అభ్యర్థుల అందరూ ఇప్పటికే ఒక్కొక్కరు రెండు మూడు పార్టీలు మారారని ఆయన తెలిపారు. అందుకని ప్రజల కోసం పనిచేసే నన్ను ప్రజలందరూ తప్పకుండా ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బండారు వెంకయ్య, 31వ డివిజన్ కార్పొరేటర్ ఎర్ర గోపి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు యర్రా రమేష్, సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్‌కే సైదులు, బండారు వీరబాబు, శీలం వీరబాబు, త్రీ టౌన్ కమిటీ సభ్యులు ఎస్కే బాబు, రంగు హనుమంత చారి, పోతురాజు జార్జి, బుక్య సుభద్ర పాల్గొన్నారు.



కాంగ్రెస్‌కే గ్యారెంటీ లేదు... ప్రజలకేం గ్యారెంటీలిస్తారు..

బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్

నవతెలంగాణ-ఖమ్మం

కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీ లేదు.. వాళ్ళు ప్రజలకు ఇంకేం గ్యారెంటీలు ఇస్తారని బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఆదివారం ఖమ్మంలోని 4, 5, 6వ డివిజన్‌ల పువ్వాడ అజయ్ కుమార్ రోడ్ షో ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా పాలనలో ఒక వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని తెలిపారు.ఈనెల 30 తేదీన జరిగే ఎన్నికల్లో మొదటి బ్యాలెట్‌లో మొదటి గుర్తుగా ఉన్న కారు గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు.

58వ డివిజన్ బీసీ కాలనీలో ఆత్మీయ సమ్మేళనం

ఖమ్మం నగరం 58వ డివిజన్ బిసి కాలనీలో ఏఎంసీ చైర్మెన్ దోరేపల్లి శ్వేత అధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడారు.

అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

ఖమ్మం నగరంలో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ గెలుపును కాంక్షిస్తూ అఖిల భారత యాదవ మహాసభ అధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీలను విస్మరించిందన్నారు. రాజ్యసభలో బడుగు లింగయ్య యాదవ్‌కి రాజ్యసభ పదవి ఇచ్చినది సిఎం కెసిఆర్ అని, తాను, ఎంపీ నామ నాగేశ్వరరావు కలిసి డీసీసీబీ చైర్మన్‌గా కూరాకుల నాగభూషణం యాదవ్‌కు పదవి ఇచ్చామని చెప్పారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, అమరగాని వెంకన్న, చిలకల వెంకట నరసయ్య, చిత్తారు సింహాద్రి, మేకల సుగుణరావు, కోడి లింగయ్య, పగడాల మధు, కాత్రాల శ్రీరాములు, మోత్రిమేకల కోటయ్య, రాంమూర్తి, మోహన్‌రావు, మల్లేష్, రాములు పాల్గొన్నారు.

పువ్వాడ గెలుపును కాంక్షిస్తూ సతీమణి ప్రచారం

బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ హ్యాట్రిక్ విజయాన్ని కాంక్షిస్తూ గెలుపే లక్ష్యంగా ఖమ్మం నగరంలో 56వ డివిజన్ లో కార్పొరేటర్ పైడిపల్లి రోహిణి సత్యనారయణ ఆధ్వర్యంలో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ సతీమణి పువ్వాడ వసంత లక్ష్మీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ నగర మహిళా కమిటీ ఇన్చార్జి కోల్లు పద్మ, డివిజన్ మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-కల్లూరు

మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, గ్రామ బిఆర్‌యస్ నాయకులు పోట్రు ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆదివారం టిఆర్ఎస్ కండవాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, పెద్దబోయిన దుర్గాప్రసాద్, కొండూరు కిరణ్, పోట్రు కిరణ్, కొదమసింహం వంశీ, కొమ్మినేని నరసింహారావు, పోట్రు రామకృష్ణ, కాకర్ల రామకృష్ణ, గద్దె నరేష్, సమీర్ పాల్గొన్నారు.

వ్యాపారంగా మారిన రాజకీయాలు

- డబ్బులతో గెలవచ్చని ప్రత్యర్థుల ధీమా
- ప్రజా బలంతో గెలవబోతున్న సీపీఐ(ఎం)
- మధిర సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్



నవతెలంగాణ-ఎర్రుపాలెం

ప్రస్తుత రాజకీయాలు అత్యంత ప్రమాదకరంగా మారాయని, డబ్బులుంటేనే ఎన్నికలలో పాల్గొనే పరిస్థితిని నాయకులు కల్పించారని, ప్రజాస్వామ్య విలువలు పతాక స్థాయికి దిగజారిపోయాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు ఆందోళన వ్యక్త పరిచారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం రామ్ శెట్టి పుల్లయ్య భవన నందు జరిగిన విలేకరుల సమావేశంలో పొన్నం మాట్లాడుతూ ప్రచారానికి, సభలకు డబ్బులు పంపిణీ చేసి తరలిస్తున్నారని, విలువలకు పాతరేసి ఓట్లను గంపగుత్తగా కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. ఓటర్లను అంగట్లో సరుకులు మాదిరిగా మార్చారని, ఎన్నికలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే లాగా ఉన్నాయని అన్నారు. ఇటువంటి పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని, ఓటనే ఆయుధంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కొట్లాడి సంపాదించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని విమర్శించారు. నన్ను గెలి పించి అసెంబ్లీకి పంపిస్తే రేమిడిచర్ల గ్రామంలో పరిశ్రమల స్థాపన కోసం కేటాయించిన 60 ఎకరాల భూమిలో పరిశ్రమల స్థాపనకు కృషి చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు. కట్లేరు ప్రాజెక్టును స్థిరీకరించి నీటి సామర్థ్యాన్ని పెంచే విధంగా కృషి చేస్తానని అన్నారు. కట్లేరు ప్రాజెక్టు కింద సాగు చేస్తున్న పంట పొలాలు ఎండిపోకుండా నీటి నిల్వలు పెంచుతానని అన్నారు. నాగార్జునసాగర్ మూడవ జోన్‌ను రెండో జోనుగా మార్చి సాగర్ కాలువల వెంట నీరు పారేలాగా పంట పొలాలకు సాగునీరు అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు. జమలాపురం ఆలయానికి వచ్చే భక్తులకు జమలాపురం చెరువుని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందేలాగా కృషి చేస్తానని అన్నారు. ఎర్రుపాలెం నుండి జమలాపురం వెళ్లే ఆర్చి గేటు వద్ద నుండి ఆంధ్ర సరిహద్దు అయిన తెలంగాణ బోర్డర్ వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వంతో కొట్లాడి నిధులు తెచ్చి రోడ్డు నిర్మాణం చేపడతానని అన్నారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెంలో డివైడర్ ఏర్పాటు చేసి స్ట్రీట్ లైట్లు వెలిగిస్తానని అన్నారు. గురుకుల, కస్తూర్బా, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని మండలంలో మిగిలిపోయిన పలు సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, సిఐటియు నాయకులు వంగూరి రాములు, మండల కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్యారెంటీలు లేని వాళ్ళని గెలిపిద్దామా

ఆరు గ్యారెంటీలపై మాట్లాడుతున్న గ్యారెంటు లేని వారిని ఓడిద్దామని, ఊసరవెల్లిలా రంగులు మార్చే రాజకీయ నాయకుల కు ఓటు వేయొద్దని, ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం అభ్యర్థి పాలడుగు భాస్కర్‌ని గెలిపిద్దామని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు ప్రజలకు పిలుపు నిచ్చారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం గ్రామం నుండి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రచారం వెంట పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.బంజర, కండ్రిక, తెల్లపాలెం,ఎర్రుపాలెం తదితర గ్రామాలలో ప్ర చార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థికి పూలు చల్లుతూ గ్రామంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ నీతి నిజాయితీ సిద్ధాంతం లేని నాయకులను ఎన్నికలలో ఓడించాలని అన్నారు. ఎన్నికలలో గెలిచిన అనంతరం డబ్బులకు అమ్ముడు పోకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నికరంగా పోరాడే వ్యక్తినని అన్నారు. గ్రామాలలో రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని, మధిర నియోజక వర్గంలో ఎర్రజెండా ఎగరడం ఖాయమని అన్నారు.

కుగ్రామం నుంచి... కుబేరుడి స్థాయికి

- ఔషధ సామ్రాజ్యాభివృద్ధికి చదువే నా పెట్టుబడి
- 130 దేశాల్లో విస్తరించిన హెటిరో సంస్థలు
- లక్ష మందికి పైగా హెటిరో ద్వారా ఉపాధి
- అమెరికాలో 2వేల మంది అమెరికన్లకు ఉద్యోగాలు
- మీట్ ది ప్రెస్‌లో రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి

నవతెలంగాణ-సత్తుపల్లి

కుగ్రామం నుంచి కుభేరుడిస్థాయికి ఎదిగిన రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి ఆదివారం సత్తుపల్లి మండలం గంగారం సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాలలో మీట్ ది ప్రెస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రైతు కుటుంబ నేపథ్యం నుంచి చదువు, ఉపాధి కోసం కష్టపడిన ఉదంతాలు, హెటిరో సంస్థ స్థాపన, ఇతర దేశాల్లో హెటిరో కార్యకలాపాలు, ముఖ్యమంత్రి కేసీఆర్ పిలిచి రాజ్యసభకు పంపించిన వైనం తదిరాంశాలను డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి విలేకర్లతో పంచుకున్నారు. పది, ఇంటర్, బీఎస్సీలో మొదటి ర్యాంకుల్లో పాసై ఆ తరువాత ఉస్మానియా యూనివర్శిటీ వారి ఎంట్రన్స్ టెస్ట్‌లో మూడో ర్యాంకు సాధించడం ద్వారా ఎమ్మెస్సీ పూర్తి చేయడం జరిగిందని పార్థసారథిరెడ్డి తెలిపారు. ఎమ్మెస్సీ చదివాక టీచర్‌గా పనిచేయాలనే కోరిక ఉన్న కారణంతో అమీర్‌పేటలోని న్యూ సైన్స్ కళాశాలలో రూ. 825లకు ఉద్యోగంలో చేరేందుకు లెటర్ అందుకుని అదేరోజు రాత్రి మనసు మార్చుకొని ఫార్మా కంపెనీలో రూ.600లకు ఉద్యోగంలో చేరడం జరిగిందన్నారు. 13 యేండ్ల వివిధ స్థాయిల్లో కష్టపడి తెలివి తేటలతో చీఫ్ కెమిస్ట్‌గా, జీఎంగా, డైరెక్టర్‌గా వివిధ హెూదాల్లో పనిచేస్తూ 15 దేశాల్లో ప్రఖ్యాత సైంటిస్ట్‌లను కలుసుకోవడం, వారితో మాట్లాడటం ద్వారా నాలెడ్జిని అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో 1993, ఏప్రిల్ 6న తోటి సహచరులతో కలిసి హెటిరో సంస్థను స్థాపించడం జరిగిందని డాక్టర్ బండి చెప్పారు.

45 ఫార్మా ఫ్యాక్టరీలు... 130 దేశాల్లో వ్యాపార లావాదేవీలు

హెటిరో సంస్థ ఏర్పడిన నాటినుంచి ఈ 30 యేండ్ల కాలంలో వివిధ ప్రాంతాల్లో 45 ఫార్మా కంపెనీలు ఏర్పాటయ్యాయన్నారు. ఈ కంపెనీల్లో తయారైన మందులను అమ్మేందుకు 130 దేశాల్లో హెటిరో కంపెనీలను నెలకొల్పడం జరిగిందని పార్థసారథిరెడ్డి తెలిపారు. మానవ జీవనానికి మందులు తయారుచేసుకుంటూ 30 యేండ్ల కాలంలో అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రతిష్టాత్మక కంపెనీగా హెటిరోకు గుర్తింపు వచ్చిందన్నారు.



అమెరికన్లేనా మనవాళ్లకి ఉద్యోగాలిచ్చేది... వాళ్లకి మనమూ ఇద్దాం

అమెరికాల్లో ఉద్యోగాలు చేస్తున్న మనవారు కొందరు 2003లో ఎయిర్‌పోర్ట్ తారస పడిన క్రమంలో అమెరికా వాళ్లేనా మన వాళ్లకు ఉద్యోగాలిచ్చేది? మనమెందుకు ఇవ్వడకూడదనే ఆలోచన రావడం తరువాయి వెంటనే అమెరికాలో హెటిరో కంపెనీ ఏర్పాటు చేయడం అందులో 2వేల మంది అమెరికన్లకు ఉద్యోగాలివ్వడం జరిగిందన్నారు. దీంతో ఇండియా గ్రేట్ అంటూ అమెరికన్లు సైతం అనడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. వాళ్లే కాకుండా మనవాళ్లు కూడా ఆ కంపెనీలో పనిచేస్తున్నారని డాక్టర్ బండి చెప్పారు. ఇదే క్రమంలో కెనడా, మాస్కో, దుబాయ్, బ్రెజిల్, ఇండోనేషియా, జపాన్, షాంగై తదితర ప్రాంతాల్లో కంపెనీలు ఏర్పాటు చేసి ఉపాధి చూపడం జరిగిందన్నారు. ఆయా దేశాల చట్టాల ప్రకారం న్యాయబద్ధంగా, నిజాయితీగా పన్నులు కట్టుకుంటూ అక్కడి ప్రభుత్వాలకు కోట్లాది రూపాయలను చెల్లించడం జరుగుతోందన్నారు. ఈ 10 యేండ్ల కాలంలో రూ. కొన్నివేల కోట్లు భారత ప్రభుత్వానికి పన్నుల రూపంలో కట్టిన సంస్థ దేశంలో ఏదైనా ఉదంటే అది హెటిరో అది సంస్థేనని డాక్టర్ బండి స్పష్టం చేశారు.

కేసీఆర్ పిలిచి మరీ రాజ్యసభ సభ్యుడ్ని చేశారు

సామాజికాభివృద్ధిలో భాగంగా హెటిరో సంస్థ ఆదాయ సముపార్జన నుంచి నీతివంతంగా, న్యాయబద్ధంగా పన్నుల రూపంలో చెల్లించుకుం టూనే ఇంకా మిగిలిన ఉన్న సంపద నుంచి కొంత వరకు సామాజిక అవసరాలకు ఉపయోగించడం, దృష్టికి వచ్చిన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు సహకారం అందించుకుంటూ రావడం జరుగుతూ వస్తోందన్నారు. మెరిట్ స్టూడెంట్స్‌కు ఆర్థిక చేయూతను అందించడం జరుగుతూ వస్తోందన్నారు. ఇప్పటి వరకు 1000 మందికి పైగా విద్యార్థులు ఇతర దేశాల్లో ఉపాధి పొందుతున్నారని బండి తెలిపారు. హెటిరో ఎవరికి ఏది ఇచ్చినా అది లీగలైజ్డ్‌గానే ఉంటుందని ఎంపీ డాక్టర్ బండి స్పష్టం చేశారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పిలిచి మరీ రాజ్యసభకు వెళ్లాలని, మీరు సమాజానికి ఉపయోగపడతారని చెప్పి రాజ్యసభకు పంపించారని తెలిపారు.



60 ఏళ్లలో లేని అభివృద్ధి ఐదేళ్లలో చేశా : హరిప్రియ

- కాంగ్రెస్, ఎన్డీ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరికల

నవతెలంగాణ-ఇల్లందు

దశాబ్దాలుగా నియోజవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించానని 60 ఏళ్లలో లేని అభివృద్ధి ఐదేళ్లలో చేశానని ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని హరిప్రియ కోరారు. మండలంలోని బొజ్జయి గూడెం గ్రామపంచాయతీ వేపల గడ్డ తండాకు చెందిన 145 కుటుంబాలు ఆదివారం కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీలో నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ హరిప్రియ నాయక్ సమక్షంలో చేరారు. చేరిన వారిలో గుగులోతు రఘు, బానోత్ కోటేష్, భూక్య నాగరాజు, గుగులోత్ సీతారాం, బాలు,దేవిలాల్, మాలోత్ బద్రు ధరావత్ వెంకటేష్, జాటోత్ నరేష్,జాటోత్ సురేష్, గుగులోతు నందు, బానోతు వినోద్, బుక్య రాజేష్, బానోతు రాజు, బానోతు రాజేష్, బానోత్ కోటేష్, జాటోత్ పద్మ బాయ్, బానోత్ రాంబాయి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఊకె అబ్బయ్య, జడ్పిటిసి ఉమాదేవి, ఇల్లందు మండల వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్, ఇల్లందు పట్టణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, ఇల్లందు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శీలం రమేష్, ప్రధాన కార్యదర్శ ఖమ్మంపాటి రేణుక, ఉపాధ్యక్షులు బానోతు రమేష్, మండల కో ఆప్షన్ గాజి, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం నియోజకవర్గాన్ని చుట్టేసిన సీపీఐ(ఎం)

గడపగడపను తాకిన "సుత్తి కొడవలి చుక్క"

- నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్న సీపీఐ(ఎం) జాతీయ స్థాయి నాయకులు
- తక్కువ సమయంలోనే పార్టీ విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాం
- నియోజవర్గ కన్వీనర్ మచ్చా

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

అలుపుపెరగని కార్యకర్తల బలం ఏజెన్సీ గడ్డపై ఎర్రజెండాను ఎగిరేయాలన్న సంకల్పం...అతి తక్కువ సమయంలోనే కార్యకర్తల బలంతో నియోజకవర్గ మొత్తాన్ని ఎర్రజెండా చుట్టేసింది. డబ్బు, అధికార బలంతో కార్యకర్తలను కూలీలుగా మార్చి మూడు నెలలు ముందు నుండే ఆడంబరాలతో ప్రచారాన్ని నిర్వహించిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు దీటుగా కార్యకర్తల బలంతో ఏజెన్సీ గ్రామాల్లో గడపగడపకు సుత్తి కొడవలి చుక్క గుర్తుని తీసుకువెళ్లటంలో సీపీఐ(ఎం) పూర్తిగా విజయవంతమైందని చెప్పాలి. నామినేషన్ల ప్రక్రియ మొదలైన రోజు వరకు పోటీలో ఉంటామో లేదో తెలియని నైరాశనంలో కార్యకర్తలు ఉన్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల పొత్తులు విఫలమైన నేపథ్యంలో భద్రాచలం గడ్డపై ఎర్రజెండానే ఉండాలన్న ప్రజల ఆకాంక్ష మేరకు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కారం పుల్లయ్యను నిలబెట్టి ఎవరు ఊహించని రీతిలో వేలాదిమంది పార్టీ కార్యకర్తల సమూహంతో అట్టహాసంగా నామినేషన్ వేశారు. నాటి నుండి పల్లె పట్టణం ఊరు వాడ తేడా లేకుండా పార్టీకి ప్రధాన బలంగా ఉన్నటువంటి కార్యకర్తలు సైనికుల మారి ప్రజల్లోకి విస్తృతంగా పార్టీ విధానాలను తీసుకెళ్లడంలో సఫలమయ్యారు. వాజేడు, వెంకటాపురం, చర్ల మండలాలలో భూ పోరాటాలతో వచ్చిన ప్రజా సంబంధాలను నిలుపుకుంటూ ఈ ఐదేళ్ల కాలంలో కోల్పోయిన అభివృద్ధిని ప్రచారస్త్రంగా మార్చుకుంటూ కార్యకర్తలు ముందుకు వెళ్తున్నారు. మొదటినుండి అత్యంత ప్రజా పునాది కలిగిన దుమ్ముగూడెం మండలం అభ్యర్థి సొంత



మండలం కావడంతో మండల కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో ప్రచారాన్ని నిర్వహించారు. ప్రత్యేకించి భద్రాచలం పట్టణంలో గత ఐదు సంవత్సరాలుగా నిలిచిపోయిన అభివృద్ధితో పాటు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అరాచకాలను ఎండగడుతూ 20 వార్డులలో కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సీపీఐ(ఎం)ని గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. పార్టీతోపాటు ట్రేడ్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల అడ్డాలతో పాటు కార్మికులు పనిచేసే ప్రదేశాల వద్దకు వెళ్లి విస్తృత జనరల్ బాడీ సమావేశం నిర్వహించి కార్మిక చట్టాల రక్షణ కోసం సీపీఐ(ఎం) గెలిపించాలని కార్మికులలో చైతన్య నింపుతున్నారు. ఏదేమనప్పటికీ ఆలస్యంగా ఎన్నికల పనిని ప్రారంభించిన పార్టీ కార్యకర్తల దృఢ సంకల్పంతో భద్రాచలం నుండి వాజేడు వరకు ప్రతి గ్రామ గ్రామాన పార్టీ కార్యకర్తలతో పాటు పార్టీ ప్రధాన నాయకత్వం మొత్తం ఎన్నికల పనిలో నిమగ్నమై ప్రజల్లోకి పార్టీని విస్తృతంగా తీసుకువెళ్లడంలో విజయం సాధించారని స్పష్టమవుతుంది.



పార్టీ విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లగలిగాం

నియోజవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు

కార్యకర్తల కృషితో పాటు కమిటీల సమన్వయంతో తక్కువ సమయంలోనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలతో పాటు ప్రతి ఇంటికి పార్టీ విధానాలను తీసుకెళ్లడంలో విజయవంతం అయ్యాంఅని పార్టీ నియోజవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు. ఇప్పటికే రెండు దఫాలుగా ప్రచారాన్ని పూర్తి చేయడంతో పాటు ఐదు మండలాలలో బహిరంగ సభలు రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్‌లతో ప్రజల్లోకి వెళ్ళగలిగామని ఆయన అన్నారు. భద్రాచల నియోజవర్గాన్ని సీపీఐ(ఎ) పాలనలో సున్నం రాజయ్య, కుంజా బొజ్జిలు చేసిన అభివృద్ధిని ప్రచారస్త్రాలుగా మార్చుకొని పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేస్తున్నారని అన్నారు. పార్టీ గెలుపు కోసం కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావుతో పాటు మాజీ పార్లమెంటు సభ్యులు మీడియం బాబురావులు భద్రాచల నియోజవర్గానికి ఎక్కువ సమయానికి కేటాయిస్తూ ప్రచార శైలిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అదేవిధంగా జాతీయ నాయకుల సైతం భద్రాచలం నియోజవర్గానికి ప్రత్యేక సమయాన్ని కేటాయిస్తున్నారని అందులో భాగంగానే మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్, పోలిటి బ్యూరో సభ్యులు బృందాకరత్‌తో పాటు మరో పోలిట్ బ్యూరో సభ్యులు విజయ రాఘవన్‌లతో భద్రాచల నియోజవర్గానికి ఎర్రజెండా అవసరాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లాగలిగామని తెలియజేశారు. తక్కువ సమయంలోనే ప్రచారాన్ని ప్రారంభించినప్పటికీ విస్తృతంగా ప్రజల్లోకి వెళ్ళటంతో ప్రత్యర్థులైన కాంగ్రెస్, బీఆర్ఎస్‌ని వెనక్కు నెట్టి ఈ నియోజకవర్గంలో సీపీఐ(ఎం) ముందు స్థానానికి వచ్చిందని మచ్చా ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యకర్తల పట్టుదలతో నియోజక వర్గ ప్రజల ఆదరభిమానాలతో ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం) కచ్చితంగా గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులకు ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలి

- రైతుబంధుకు అనుమతించడం అంటే బీఆర్ఎస్ పార్టీకి మేలు చేసే విధంగా ఈసీ వ్యవహరించడమే
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కనకయ్య

నవతెలంగాణ-దమ్మపేట

డబ్బు పెట్టి ఎన్నికల్లో గెలవాలనుకునే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ఓడించండి, ప్రజా పోరాటాల సారథి సీపీఐ(ఎం) గెలిపించండని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ఆదివారం అశ్వారావుపేట నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి పిట్టల అర్జున్ గెలుపుకై భారీ బైక్ ర్యాలీని స్థానిక మండల పార్టీ మండల కార్యాలయం నుండి వందలాది నిర్వహించారు. ఈ సందర్భంగా కనకయ్య ఎర్రజెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించి, మాట్లాడారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కేవలం డబ్బు ద్వారానే ఎన్నికల్లో గెలవొచ్చనే ధోరణితో వ్యవహరిస్తున్నాయని, అటువంటివారిని ఈ ఎన్నికల్లో ఓడించి ప్రజా పోరాటాల సారథి సీపీఐ(ఎం) పార్టీని గెలిపించాలని కోరారు. ఇప్పటినుండే డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని అన్నారు. ఇటువంటి చర్యలను ప్రతి ఓటరూ తీవ్రంగా ఖండించాలన్నారు. పోడు భూములకు పట్టాల కోసం, బీడు భూములకు సాగునీరు అందించేందుకు, ఉపాధి హామీ చట్టం కింద కూలీలకు రోజువారీ కనీస వేతనం



ఇచ్చేందుకు, దేశంలో సమాచార హక్కు చట్టాన్ని తీసుకురావడంలో, పకడ్బందీగా అమలు చేసేందుకు సీపీఐ(ఎం) చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రజా సమస్యలు గూర్చి ఏ రోజు మాట్లాడని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు ఎన్నికల్లో పోటీకి దిగారన్నారు. గతంలో గెలిచిన ఎమ్మెల్యే నియోజకవర్గానికి చేసిందేమీ లేదని, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందనీ, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నార న్నారని, కెసిఆర్ ప్రభుత్వ పథకాలంటూ బూటకపు హామీలతో ఓటర్లను మభ్యపెడుతున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు రైతుబంధుకు ఎన్నికల కమిషన్ అనుమతించడం అంటే బీఆర్ఎస్ పార్టీకి మేలు చేసే విధంగా వ్యవహరించడమేనని, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ దాని కూటమిలోని రాజకీయ పార్టీలు ఒక్క తాను ముక్కలే అని విమర్శించారు.

నియోజకవర్గంలో పామాయిల్ రిఫైనరీ ఏర్పాటుకు కృషి : పుల్లయ్య

నియోజకవర్గంలో అధికంగా పామాయిల్ సాగు చేసుకునే రైతులు ఉన్నారని, తమను గెలిపిస్తే పామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వంతో కొట్లాడుతామని, ఇక్కడే పామాయిల్ రిఫైనరీ ఏర్పాటుకు కృషి చేస్తామని, పామాయిల్ గెలలు కొట్టే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపుతామని సీపీఐ(ఎం) నియోజకవర్గ కన్వీనర్ కొక్కెరపాటి పుల్లయ్య తెలిపారు. సాగు చేసుకునే భూముల్లో మొక్కలు నాటి ఫారెస్ట్ అధికారులు ప్రజల్ని తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తే, వారి ఆగడాలకు ఎదురు నిలిచి కొట్లాడింది పార్టీనే అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ఓడించి, నిత్యం ప్రజల మధ్య ఉండే ఎర్ర జెండా బిడ్డను ఈవీయంలో ఒకటో నెంబర్ పై తమ ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ బైక్ ర్యాలీలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచార జోరు పెంచిన మెచ్చా

నవతెలంగాణ-దమ్మపేట



అశ్వారావుపేట బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు ప్రచార జోరు పెంచి విజయంపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని గాంధీనగరం మందపల్లి, రంగవారిగూడెం, మల్కారం, లచ్చాపురం, పెద్ద గొల్లగూడెం తదితర గ్రామాల్లో ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తూ వివిధ పార్టీలకు చెందిన నాయకుల్ని బీఆర్ఎస్ పార్టీలోకి స్వాగతించి కండువాళ్ళకప్పుతున్నారు. ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ తాను ఈ ఐదు సంవత్సరాల కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పని చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఎనిమిది వందల కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. తాను మీ వాడిగా మీలో ఒకడిగా మీ వద్దకు వచ్చానని తనను మరొక్కమారు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే మిగిలి ఉన్న అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తానని తాను కల్లబొల్లి మాటలు చెప్పి పబ్బం గడుపుకునే రకం కాదని ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో పై ప్రజలకు వివరిస్తూ వాటిలోని అంశాలను విడివిడిగా ప్రస్తావిస్తూ ఓటర్లను ఆకట్టుకునే విధంగా ప్రతి ఒక్కరితో కలివిడిగా మాటలు కలుపుతూ ఓట్లను అభ్యర్థించారు. కొన్ని గ్రామాల్లో మెచ్చారాకను పురస్కరించుకొని భారీ స్వాగత ఏర్పాటు చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఆయన ఆదివాసి భాషలో మాట్లాడి ఆదివాసి గిరిజనులను ఓట్ల అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు దొడ్డకుల రాజేశ్వరరావు, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, గారపాటి సూరి నారాయణ, అనురాధ, రావుల శ్రీనివాసరావు, జలగం వాసు, నాయకులతోపాటు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

వనమా గెలుపు కోసం విస్తృత ప్రచారం

నవతెలంగాణ-పాల్వంచ

ఎడవల్లి నవీన్, భూక్యా చందు నాయక్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపుకి కారు గుర్తు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కెసిఆర్ వస్తేనే ప్రజల సంక్షేమం బాగుంటుందని కొత్తగూడెం నియోజకవర్గంలో వనమా గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింత నాగరాజు, అజ్మీరా హీరలాల్, సంఘపు అశోక్, జమ్ముల రాజ్ శేఖర్, వేములపల్లి రాజశేఖర్, పోలంపల్లి శ్రీను, వరికోల్లి రామారావు, పెద్ద సత్యం, చిన్న సత్యం పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎంలు ఒక్కటే

- రైతు బంధు డబ్బులతో ఓట్లు కొనుక్కుంటున్నారు
- అభ్యర్థుల ఇండ్లపై ఈడీ.. ఐటీ దాడులు దారుణం
- వనమా ఇల్లు శృంగార భవనం
- కోట్లు ఇచ్చి బీఫామ్ కొనుక్కున్న జలగం వెంకట్రావు
- విలేకరుల సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ



నవతెలంగాణ-కొత్తగూడెం

బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎంలు ఒక్కటేనని, తెలంగాణ రాష్ట్రంలో రైతు బంధు డబ్బులతో ఓట్లు కొనుక్కుంటున్నారని బీఆర్ఎస్ అభ్యర్థులకు గట్టి పోటీ ఇస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థుల ఇండ్లపై ఈడి, ఐటి దాడులు చేయించడం దారుణమని, కొత్తగూడెం నియోజకవర్గంలో పోటీలో ఉన్న వనమా వెంకటేశ్వర్లు ఇల్లు శృంగార భవనంగా మారిపోయిందని, మరో ఇండిపెండెంట్ అభ్యర్థి జలగం వెంకటరావు కోట్ల రూపాయలు పెట్టి సింహం గుర్తు తెచ్చుకున్నాడని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ ఘాటుగా విమర్శించారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేస్తామని ముందుకు వచ్చిందని, బీసీ అయిన బండి సంజయ్‌ను ఎందుకు మార్చిందో బీజేపీ నాయకులు చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1200 మంది యువకులు బలిదానం అయ్యారని, కానీ కెసిఆర్ ఒక్కడే చావు నోట్లో తలకాయ పెట్టి వచ్చానని, తెలంగాణ సాధించానని చెప్పుకోవడం విచారకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు సీపీఐ ఎనలేని పోరాటం చేసిందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజా, కుల సంఘాలు సకలజనుల సమ్మెలో పాల్గొన్నారని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఒక్కతాను ముక్కలేనని వ్యంగాస్త్రలు విసిరారు. బీఆర్ఎస్‌కు 35 సీట్లు, బిజెపికి 30 సీట్లు వచ్చినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని కేసీఆర్ చెప్పడం వెనుక ఆంతర్యం ఇదేనన్నారు. కేసీఆర్ మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని పగటి కలలు కంటున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అభ్యర్థులపై పోటీలో ఉన్న పలువురు ఎమ్మెల్యే అభ్యర్థులపై ఈడి, ఐటీ దాడులు జరిపి భయభ్రాంతులకు గురి చేయడం దారుణం అన్నారు. దీని వెనుక బిజెపి అండదండలు ఉన్నాయని ఆరోపించారు. బిజెపి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిసి రాష్ట్రంలో మతోన్మాదాన్ని సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతుబంధు విడుదల చేయమని ఈసీ చెప్పడం వెనుక కుట్ర దాగి ఉందన్నారు. కేసీఆర్‌కి దమ్ముంటే ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో మీటింగ్ పెట్టాలని ఛాలెంజ్ చేశారు. వనమా వెంకటేశ్వరరావు ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలకు వెళ్లి గోడ దూకుడు వ్యవహారం చేస్తున్నారని విమర్శించారు. ఆయన ఇల్లే శృంగార భవనంగా మారిపోయిందని, తన కొడుకు ఆగడాలు అడ్డూ, అదుపు లేకుండా పోయాయని ఆందోళన చెందారు. నియోజకవర్గం ప్రజలు క్షేమంగా ఉండాలంటే అలాంటి వారిని ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు వీటన్నిటిని గుర్తించి, బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులను ఓడించాలని, కాంగ్రెస్ అభ్యర్థులను, కొత్తగూడెం నియోజకవర్గంలో కూనంనేని సాంబశివ రావు కంకి కొడలు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..

- హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ కోడిపల్లి శ్రీలత



నవతెలంగాణ-మణుగూరు

మణుగూరు ఏరియా కొండాపురం గనిలో విధులు నిర్వహిస్తున్న మైనింగ్ సూపర్వేజర్ పై టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సింగరేణి మైనర్స్, ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ కోడిపల్లి శ్రీలత తీవ్రంగా ఖండించారు. ఒక బాధ్యతగల ఫ్యాన్ ఆపరేటర్‌గా తన విధులు నిర్వహించకుండా ఫ్లైడే పీహెచ్డిల కోసం పైరవీలు చేస్తూ మైనింగ్ సూపర్వేజర్స్ పై దాడిచేయడం సరికాదన్నారు. అలాగే కార్మికులను కూడా బెదిరిపులకు గురి చేయడం మైనింగ్ సూపర్వేజర్ పై దాడికి చేసిన టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ పై వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా యాజమాన్యాన్ని కోడిపల్లి శ్రీలత, హెచ్ఎంఎస్ యూనియన్ మణుగూరు బ్రాంచ్ డిమాండ్ చేశారు. మణుగూరు సూపర్వైజర్లకి ఎస్ఎంఎస్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి అజార్ ఖాన్, బొల్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధి నా లక్ష్యం

- ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి జలగం వెంకట్రావు



నవతెలంగాణ-పాల్వంచ

కొత్తగూడెం నియోజకవర్గ సమగ్రాభివృద్ధి, కొత్తగూడెం నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నదే తన లక్ష్యమని ఈ సందర్భంగా శ్రీ జలగం వెంకట రావు చెప్పారు. ఆదివారం కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా సింహం గుర్తుపై పోటీ చేస్తున్న జలగం వెంకట రావు కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండలం లోని తోగ్గుడెం, తోగ్గుడెం తండా, జగన్నాధపురం, కేశవాపురం, సీతానగరం, బసవతారక కాలనీ, బిక్కు తండా, సోములగూడెం, లక్ష్మీదేవిపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలంలో లక్ష్మీదేవిపల్లి చర్చ్, శేషగిరినగర్, కారుకొండా, సాయి నగర్ కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నెంబర్లు 1,2,15,23,24,25,26ల ప్రాంతాల్లో పర్యటించి ఓటర్లను కలుసుకున్నారు తన సింహం గుర్తు పై తమ అమూల్యమైయన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



రక్తదానం చేయడం ద్వారా మరొకరికి ప్రాణదానం

- భారజల కర్మాగార జీఎం ఎస్.జగ్గారావు

నవతెలంగాణ-అశ్వాపురం

రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న మరొకరికి ప్రాణదానం చేయొచ్చని భారజల కర్మాగార జీఎం ఎస్ జగ్గారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గౌతమి నగర్ కాలనీలో గల ఉద్యోగుల ఆసుపత్రిలో గౌతమి స్ఫూర్తి ఫౌండేషన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ శిబిరంలో జీఎం డీజీఎంలతో పాటు 95 మంది రక్తదానాన్ని చేశారు. అనంతరం జీఎం మాట్లాడుతూ భార జలకర్మాగార ఉద్యోగుల ఆధ్వర్యంలో నెలకొల్పిన ఈ ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు 9సార్లు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి 12 వందల యూనిట్ల రక్తాన్ని సేకరించడం అభినందనీయమన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ తమ చుట్టూ ఉన్న తోటి వారికి సహాయపడాలన్న ఆలోచన చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. గౌతమి స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు మరింత విస్తరింపజేసి ప్రజలలో మనలను పొందాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎంఎస్ జీ. శ్రీనివాస్, హెచ్ కె శర్మ, డాక్టర్ విజయకుమార్, ఎం చైతన్య, ఎం.ప్రదీప్, కే.సోమయ్య, ఈఎస్ రాజు, వై అజయ్ కుమార్, జ్యోతి రెడ్డి, ఎ.లక్ష్మి జి శ్రీనివాస్, రెడ్ క్రాస్ సొసైటీ వైద్యుడు టీ.మదన్మోహన్‌రావు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలే పుల్లయ్యని గెలిపిస్తాయి

- నేడు బృందా కారత్ మండలానికి రాక
- బస్టాండ్ సెంటర్లో భారీ బహిరంగ సభ

నవతెలంగాణ-చర్ల

ఈ నెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేస్తున్న కారం పుల్లయ్యను ప్రజా పోరాటాలే అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గ ఎన్నికల బరిలో పోటీ చేస్తున్న కారం పుల్లయ్య విజయాన్ని కాంక్షిస్తూ నేడు చర్ల మండల కేంద్రంలో జరుగుతున్న భారీ బహిరంగ సభలో మాజీ ఎంపీ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకారత్, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, అభ్యర్థి కారం పుల్లయ్యలు పాల్గొని ప్రసంగించనున్నారని ఆయన తెలిపారు. కార్మికుల సమస్య కోసం అనునిత్యం పోరాడే ఎర్రజెండాను హక్కున చేర్చుకొని పని కారం పుల్లయ్యను గెలిపించాలని ఆయన కోరారు. ఎర్రజెండా నాయకులు ప్రజాప్రతినిధులుగా ఉంటే ప్రజా మౌలిక సదుపాయాలను ప్రతిష్టపరచడంలో ముందంజలో ఉంటారని ఆయన కోరారు. అనునిత్యం ప్రజల్లో ఉంటూ సుమారు 20 సంవత్సరాల నుండి ఎన్నో ప్రజా పోరాటాలో పాల్గొన్న కారం పుల్లయ్య సున్నం రాజయ్య, కుంజా బొజ్జి వంటి మచ్చలేని పార్టీ నాయకుల వారసత్వం అని ఆయన తెలిపారు. పుల్లయ్యను గెలిపించుకుంటే అసెంబ్లీలో ప్రజా సమస్యలపై గల మెట్టి మాట్లాడగలడని, బూర్జువా పార్టీల మెడలు వంచి బడుగు బలహీన వర్గాల అభ్యుదయానికి కృషి చేస్తాడని ఆయన వివరించారు. తొలుత బహిరంగ సభ జరిగే ప్రాంతాన్ని ఆయన పరిశీలించి పార్టీ శ్రేణులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కారం నరేష్ జిల్లా కమిటీ సభ్యులు కే.బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు మచ్చ రామారావు, పొడుపు గంటి సమ్మక్క, తాటి నాగమణి, దొడ్డి హరి నాగ వర్మ పామారు బాలాజీ, బందెల చంటి, డిప్యుటేషన్ సభ్యులు సత్ర పల్లి సాంబశివరావు, కొమరం కాంతారావు, మడివి రమేష్ సరోని దితరులు ఉన్నారు.



ఇంటింటా సీపీఐ(ఎం) ప్రచారం

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

ప్రజల కోసం పోరాడేది సీపీఐ(ఎం) పార్టీ అని కష్టపడే వారికి ఓటు వేయాలని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ కోరారు. మండల పరిధిలోని రాజాపురం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజక ఎమ్మెల్యే అభ్యర్థి పిట్టల అర్జున్ రావుని గెలిపించాలని కోరారు. కార్మికులు పక్షాన పోరాడే జెండా ఎర్ర జెండా అని రంగులు మార్చే నాయకులు వస్తుంటారు పోతుంటారు అని వారు ఎప్పుడూ కనపడరని పేద ప్రజల కోసం పని చేసేది పిట్టల అర్జున్ మాత్రమే అన్నారు. కాంట్రాక్టర్ల కోసం పని చేసేది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అని అలాంటి వారికి ఓటు వేస్తే పేద ప్రజలు మరింత పేదరికంలోకి పోతారన్నారు. ప్రజలు ఆలోచించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. రెండు దశాబ్దాలుగా ఏ అధికారం లేకపోయినా పేద ప్రజలు కోసం ఆశావర్కర్ల, అంగన్వాడీ టీచర్లు, ఆర్టీసీ కార్మికులు, పోడు సాగుదారులు కోసం పోరాడి జైలుకు పోయిన సంఘటనలు ఎన్నో వున్నాయి అని అయిన ఎప్పుడూ భయపడకుండా పేదల పక్షనే నిలబడి వున్నాను అని ఒక్క ఛాన్స్ ఇస్తే చట్ట సభల్లో ప్రశ్నించే గొంతుక అవుతాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వెంకటరత్నం, అప్పయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సూక్ష్మ పరిశీలకులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

- ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అలా



నవతెలంగాణ-పాల్వంచ

పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు విధులు కేటాయించిన సూక్ష్మ పరిశీలకులు ఫారం 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అలా తెలిపారు. ఆదివారం ఐడిఓసీలోని కలెక్టర్ ఛాంబర్లో సూక్ష్మ పరిశీలకులకు పోస్టల్ బ్యాలెట్ జారిపై ఎల్డీఎం, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు అలీమ్, కుసుమ కుమారిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధులు కేటాయించిన 306 సూక్ష్మ పరిశీలకులకు ఫారం 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ జారీ చేస్తామని చెప్పారు. విధులు కేటాయించిన సిబ్బంది 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ జారిలో సలహాలు, సూచనలు నివృత్తి కోసం ఐదు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ హెల్ప్ డెస్కులు 24 గంటలు పని చేస్తాయని చెప్పారు. సలహాలు, సూచనలు కోసం హెల్ప్ డెస్కులను సంప్రదించాలని ఆమె సూచించారు. సూక్ష్మ పరిశీలకులుగా ఎల్ఐసి, సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్, బ్యాంకుల్లో పని చేసే అధికారులను నియమించినట్లు చెప్పారు. సూక్ష్మ పరిశీలకులకు పోస్టల్ బ్యాలెట్ పై ఏమైనా సమస్యలు వస్తే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ రామిరెడ్డిని, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు అలీం, కుసుమకుమారిలను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్డీఎం రామిరెడ్డి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు అలీం, కుసుమకుమారి, నాగలక్ష్మి, రమాదేవి, శ్రీనివాస యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



దుగ్గి కృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-బయ్యారం

సీపీఐ(ఎం) పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్, హస్పిటల్ ఏరియా, శివాలయం వీధి, బొడ్రాయి ఏరియాలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మండ రాజన్న, పార్టీ మండల కార్యదర్శి నంబూరి మధు, రైతు సంఘం మండల కార్యదర్శి మక్కెన తిరుపతిరావు, సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, సీనియర్ పార్టీ నాయకులు బేరి వెంకన్న, సిఐటియు మండల నాయకులు వెన్ను మోహన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | నవంబర్ 27-2023 | www.navatelangana.com

కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం

- ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యుడు రమేష్ చెన్నితల

నవతెలంగాణ-బూర్గంపాడు

తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయి మెజారటీతో విజయం సాధిస్తుందని ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యుడు, కేరళ రాష్ట్ర మాజీ హెూం శాఖ మంత్రి రమేష్ చెన్నితల పేర్కొన్నారు. ఆదివారం భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారిని దర్శించుకొని, సారపాక పట్టణంలోని భద్రాచలం మాజీ దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు ఏడమకంటి రోషిరెడ్డి నివాసంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. గడిచిన పది ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం పై ప్రజలు నమ్మకం కోల్పోయారని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం ఖాయమని ఆయన అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఏనాడు నేరుగా ప్రజలను కలిసింది



లేదని, అసలు సెక్రటేరియట్ కే రాని వ్యక్తి కేసీఆర్ అని ఇలాంటి వారికి ప్రజలను పాలించే అర్హత ఏమాత్రం లేదని ఆయన అన్నారు. ఎన్నో లక్షల మంది యువకులు విద్యను పూర్తి చేసుకొని ఉద్యోగ అవకాశాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. అలాంటి వారికి ఉద్యోగం కల్పిస్తామని భరోసా 10 ఏళ్లుగా తెలంగాణ ప్రభుత్వం ఇవ్వలేక పోయిందని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో నిరుద్యోగులు బీఆర్ఎస్ ప్రభుత్వం చెంప చెళ్లమనిపిస్తారని ఆయన అన్నారు. బీజేపీ, ఎంఐఎం ఈ రెండు పార్టీలు తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకొని రావాలని కృషి చేస్తున్నాయని ఆయన అన్నారు. వాళ్ల ఎలాగూ గెలవరని తెలిసి ప్రభుత్వ వ్యతిరేక ఓటుని చీల్చి, కేసిఆర్‌కి గెలిపించేందుకు మాత్రమే పోటీ చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ మూడు పార్టీలు (బీజేపీ, ఎంఐఎం, బీఆర్ఎస్) కలిసే పనిచేస్తున్నాయని ప్రజలకు అర్థం అయ్యిందని, ఈ ఎన్నికల్లో వీరి ఎన్ని పన్నాగాలు పన్నినా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరు అని ఆయన అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి విశేష స్పందన వచ్చిందని, దీనికి నిదర్శనం రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల సభలకు, స్ట్రీట్ కార్నర్ మీటింగ్లకు ప్రజలు పాల్గొంటున్న సంఖ్యనే అని ఆయన వివరించారు. ఈ సమావేశంలో తెలంగాణ పీసీసీ జనరల్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాసరెడ్డి, మాజీ ఆర్టీసి చైర్మన్ నర్సిరెడ్డి సంజీవ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు యడమ కంటి సుధాకర్ రెడ్డి, హరీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



రేగాకు తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మెన్ మద్దతు

నవతెలంగాణ-మణుగూరు

బీఆర్ఎస్ పినపాక ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు గెలుపుకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్టు తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మెన్ నల్లా రాధాకృష్ణ తెలిపారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యమైందని తెలియజేశారు. బీటీపీఎస్ భూ నిర్వాసితులకు 364 మందికి ఒకేసారి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత రేగా కాంతారావుకి దక్కిందన్నారు. మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి ఏజెన్సీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించారు. మణుగూరు పట్టణాన్ని సుందరీకరణ చేయడంలో కీలకపాత్ర పోషించారు. అందుకే పినపాక నియోజకవర్గ ప్రజలు రేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు జేఏసీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పప్పుల సుధాకర్, వి.శ్రీను, బాబురావు, ప్రణయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కూనంనేనిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి : మాజీ ఎమ్మెల్సీ

నవతెలంగాణ-పాల్వంచ

కూనంనేని సాంబశివరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ సీపీఐ సెక్రటేరియట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ అన్నారు. ఆదివారం పాల్వంచ పట్టణంలో మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్‌ను నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.జె.కె.అహ్మద్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ కాంగ్రెస్, తెలంగాణ జన సమితి, సీపీఐ(ఎం), టీడీపీ బలపరుస్తున్న కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావును ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లేపల్లి స్టాలిన్, ఏవి రాఘవులు, సూర్యనారాయణ, వెల్లంకి రత్నారావు, మందా స్వామి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణాలో ఏర్పడితే కాంగ్రెస్ ప్రభుత్వమే

- మాజీ ఎమ్మెల్సీ బాలసాని

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

తెలంగాణలో ఏర్పడితే కాంగ్రెస్ ప్రభుత్వమే అని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం భద్రాచలంలో మసీదు రోడ్డు గొల్ల బజారు తాతగూడ సెంటర్లో తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడేది కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. భద్రాచలం నియోజవర్గం నుండి పొదెం వీరయ్య గెలిచి రాష్ట్ర మంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చుట్టూ అరాచకవాదులు చేరి భద్రాచలం ప్రజలను



భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, తెలుగుదేశం, సీపీఐ కూటమిలో ఎమ్మెల్యే అత్యధిక మెజార్టీతో గెలుస్తాడని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు ఎస్కే అజీమ్, అభినేని శ్రీనివాస్, చిట్టిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముంతాజ్, మాజీ సర్పంచ్ భూక్య శ్వేత తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణ నిజమైన దేశభక్తి

- రాజ్యాంగ దినోత్సవ సదస్సు

నవతెలంగాణ-కొత్తగూడెం



భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే నిజమైన దేశభక్తి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక బస్టాండ్ సమీపంలోని ప్రకృతి ఆశ్రమంలో బాంసెఫ్, జన విజ్ఞాన వేదిక, బహుజన విజ్ఞాన వేదికల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 'రాజ్యాంగ దినోత్సవ' సదస్సులో ఆయా సంస్థల ప్రతినిధులు పాల్గొన మాట్లాడారు. తొలుత డాక్టర్ బీఆర్. అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. యావత్ భారత ప్రజల పవిత్ర గ్రంథమైన భారతదేశ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడమే ప్రతి భారతీయుని ప్రాథమిక బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఈ మార్గంలో ఎదురయ్యే దుష్టశక్తులను ఎదుర్కోవడమే దేశ సేవ అని, ఇంతకంటే వేరే మార్గమే లేదని వారు తెలిపారు. జనవరి 26న రాజ్యాంగం అమలై, మనకు స్వాతంత్రం వచ్చిందన్నారు. ఈ మధ్యకాలంలో నవంబర్ 26 రాజ్యాంగాన్ని రచించి, అప్పటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్, ప్రధాని నెహ్రూ పటేల్, ఇతర మంత్రివర్గ సభకు బాబాసాహెబ్ రాజ్యాంగాన్ని సమర్పించి, ఆమోదించిన రోజు అని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం 2015 నవంబర్ 19న ఆమోదం తెలిపిన దాని ప్రకారం, రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నారని తెలిపారు. అందుకే ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని చదవాలని, చదివిన దాన్ని అర్థం చేసుకోవాలని, దానిలో ఉన్న చట్టాలను అవగాహన చేసుకోవాలని.. తద్వారా దేశభక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ భక్తుల కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో జిల్లా కోర్టు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సు కౌన్సిల్ వి.పురుషోత్తమ రావు, సింగరేణి జీఎం ఎస్. వెంకటేశ్వర్లు, ఏజీఎం గోనె శ్రీకాంత్, జన విజ్ఞాన వేదిక, బాంసెప్ జిల్లా కేడర్ జేబీ శౌరి, మారపాక రమేష్, సుగుణ రావు, మొక్కల రాజశేఖర్, డాక్టర్.ఏ. వెంకట్, బిక్కులాల్, మల్లయ్య, పిచ్చయ్య, సురేష్, అరుణ్, ఎస్.కె నబీ సాహెబ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆకాశవాణిలో : కొత్తగూడె ఆశాశవాణి కేంద్రంలో రాజ్యంగ దినోత్సవాన్ని నిర్వహించారు. రేడియోస్టేషన్ హెడ్ బైరి శ్రీనివాసన్ రాజ్యాంగ ప్రతిజ్ఞచేశారు. రాజ్యాంగ రక్షణకు నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకాశవాణి సిబ్బంది విజయకుమార్, ఆనందరావు, శనగ స్వామి, డి.నరసయ్య ఆర్.రవికుమార్, డి.కిరణ్‌కుమారి తదితరులు పాల్గొన్నారు.



పేదల పక్షపాతి సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించండి

- జిల్లా నాయకులు పుల్లయ్య

నవతెలంగాణ-అశ్వారావుపేట

పేదలు, వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న పేదలు పక్షపాతి సీపీఐ(ఎం) అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని గుర్రాల చెరువు పంచాయతీలోని పలు ఆవాసాలులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలు కాని హామీలు, మాయమాటలు చెప్పే వాళ్ళను, ప్రతీ ఎన్నికల సమయంలో పార్టీలు మారే వారిని ఓడించాలని కోరారు. విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లోకి ఆకర్షితుడై నేటి వరకు సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం ప్రజల్లోనే ఉంటున్న సీపీఐ(ఎం) అభ్యర్థి అర్జున్ రావు పిట్టలను గెలిపించి అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేసారు. అనంతరం ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న పుల్లయ్య పరిచయస్తులను ఆయనతో పాటు అభ్యర్థి అర్జున్ రావులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి అర్జున్ రావు, మండల కమిటీ సభ్యులు మడిపల్లి వెంకటేశ్వరరావు, తగరం జగన్నాధం, కలపాల భద్రం, రాంచరణ్‌లు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మణుగూరు

సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పీవీ కాలనీలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరు ఏరియా ఉపాధ్యక్షులు శనగరపు కుమారస్వామి, స్థానిక సింగరేణి వైద్యశాల వైద్యులు డాక్టర్ ఇన్నయ్య డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలతో సత్కరించారు. సమావేశాన్ని పురస్కరించుకొని డాక్టర్ ఇన్నయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే లికింపబడిన అతిపెద్ద రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి పేరు ఉందని ఆయన అభివర్ణించారు. రాజ్యాంగ రచనలో మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కృషి మరువలేదానిదని అన్నారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశికను కార్మికులకు చదివి వినిపించారు. కార్యక్రమంలో శనిగరపు కుమారస్వామి, ఈదునూరి రాజేశ్, ఎండి అమినుద్దిన్, ఎస్ నాగరాజు, పోడెం శ్రీనివాసు, ఓ.సమ్మయ్య, ప్రమోద్, గుమ్మడి రాజేష్, నవీన్, రాజశేఖర్, రజినీకాంత్, దోర్నాల శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు

సీపీఐ(ఎం) అభ్యర్థి గెలుపునకు ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-గార్ల



ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో సీపీఐ(ఎం) తరఫున పోటీచేస్తున్న దుగ్గి కృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా కమిటీ సభ్యులు కందునూరి శ్రీనివాస్, భూక్య హరినాయక్‌లు కోరారు. ఇల్లందు నియోజకవర్గ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణ గెలుపును కోరుతూ ఆదివారం పార్టీ అధ్వర్యంలో గార్ల పట్టణం, ముల్కనూరు, పెద్ద కిష్టాపురం, పినిరెడ్డిగూడెం, వెంకటాపురం తండ, కంసాలి తండ తదితర గ్రామాలలో కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలక పార్టీలు ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి ఓటర్లను మోసగించే ప్రయత్నాలు చేస్తున్నాయని చైతన్య వంతమైన ఓటర్లు తమ ఓట్లను పోరాడే పార్టీ అయిన సీపీఐ(ఎం)కి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. చట్ట సభలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థులు ఉండటం ద్వారా పేద, మధ్యతరగతి, కార్మికులు, రైతు కూలీల సమస్యలపై నిరంతరం గళం విప్పే అవకాశం ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని చెప్పారు. దుగ్గి కృష్ణకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో మండల నాయకులు వి.పి.వెంకటేశ్వర్లు, ఎ.సత్యవతి, యం.నాగమణి, ఎల్లయ్య, కె.ఈశ్వర్ లింగం, జె.సత్యం, బి.లోకేశ్వరావు, జి.వశ్యా రాము, జి.వీరభద్రం, వి.పద్మ, సీతారాం, బాలా, కె.సుజాత, నాగమణి తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | నవంబర్ 27-2023 | www.navatelangana.com

కేసీఆర్ పైనే ప్రజలకు విశ్వాసం

- ప్రతిపక్షాలను నమ్మే పరిస్థితి లేదు
- ఎన్నికల ప్రచారంలో వనమా



నవతెలంగాణ-కొత్తగూడెం

అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం కేసీఆర్ పైనే ప్రజలకు అపారమైన విశ్వాసం ఉందని కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16,17,18,19, 20, 21, 22 వార్డుల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానని రాబోయే రోజుల్లోనూ మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధిలో తీర్చిదిద్ది అగ్రభాగంలో నిలుపుతానన్నారు. మున్సిపాలిటీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులను సమకూర్చానని చెప్పారు. కిన్నెరసాని తాగునీటి పథకానికి రూ.44 కోట్లతో కొత్త పైపులైన్లు ఏర్పాటు చేసిన ఘనత తనకే దక్కుతుందని వివరించారు. 36 వార్డుల్లో 14ఆర్థిక సంఘం నిధుల రూ.13 కోట్లతో సీసీ రహదారులు, రాజీవ్ పార్కు అభివృద్ధి, క్రీడాకారుల కోసం ప్రాంగణాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నో ఏళ్లుగా వర్షాకాలంలో మొర్రేడు పరివాహక ప్రాంతం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దాన్ని దృష్టిలో పెట్టుకొని రూ.35 కోట్లతో నిధులు మంజూరు చేసి వారికి ఇబ్బంది లేకుండా చేయగలుగుతున్నామని తెలిపారు. మున్సిపల్ ప్రతి వార్డులో కౌన్సిలర్ల చొరవతో ఎప్పటి సమస్యలు అప్పుడు పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకున్నామన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. కొత్తగూడెం రామవరంలో వంద పడకలతో మాతా శిశు కేంద్రం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు నేడు ఖరీదైన వైద్యం అందుతుందన్నారు. మాతా శిశు మరణాలు జరగకుండా ఎంసీహెచ్ ఆసుపత్రిలో టిఫా స్కానింగ్‌ను కూడా అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను అందజేస్తున్నామని దీని ద్వారా ఎంతో మంది మహిళలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. అదేవిధంగా రూ.4 కోట్ల వ్యయంతో రేడియాలజీ హబ్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చామని వనమా వివరించారు. రోగులకు సిటీ స్కాన్, మామోగ్రామ్, ఎక్స్‌రే, టు-డి ఎకో పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత తనదేనన్నారు. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో 100 మంది వరకు ఇక్కడ డయాలసిస్ చేసుకునే వెసులుబాటును తన హయాంలో కల్పించాలని చెప్పారు. పట్టణాలు, పల్లెల అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. ఎళ్ల నుంచి అభివృద్ధికి నోచుకోని గ్రామాలు, పట్టణాలు నేడు కళకళలాడుతున్నాయని తెలిపారు. సీఎం కేసీఆర్ రూపొందించిన మేనిఫెస్టో అద్భుతంగా ఉందని కేసీఆర్ బీమా పథకం ప్రతి ఇంటికి ధీమాగా మారబోతుందని ఆయన ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఇంటా ప్రతిఒక్కరికి వివరించాలని అన్నారు. పార్టీలకు అతీతంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని అన్నారు. ఎంతో మంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే ఎక్కువ మొత్తంలో పెన్షన్లను ఇస్తున్నారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వస్తున్నానని ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రచారంలో మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించాలి

- ఎస్పీ డాక్టర్ వినీత్.జి

నవతెలంగాణ-కొత్తగూడెం

తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఈ నెల 30వ తారీకు జరగనున్న పోలింగ్ నేపథ్యంలో జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బందికి స్థానిక కొత్తగూడెంలోని రామవరం నందు గల మెట్టు ఫంక్షన్ హాలు నందు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్పీ వినీత్.జికి కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ స్వాగతం పలికారు. ముందుగా 26/11 ముంబై దాడులలో తీవ్రవాదులను పట్టుకోవడానికి వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు మౌనం పాటించి నివాళులర్పించారు. అదేవిధంగా ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ విశిష్టతను, రాజ్యాంగం ద్వారా ప్రజలు సాధించుకున్న హక్కుల గురించి, పోలీస్ శాఖ ప్రాముఖ్యతను గురించి ఎస్పీ వివరించారు. అనంతరం ఎన్నికల విధుల నిమిత్తం హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల నియమాలు ప్రకారం ప్రతి ఒక్కరూ బాధ్యతగా, నిష్పక్షపాతంగా విధులను నిర్వర్తించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేలా వ్యవహరించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అన్నారు. పోలింగ్ రోజున శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్లయితే వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈవీఎంల భద్రత, వాటి తరలింపులో ప్రణాళిక ప్రకారం అధికారులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే తమ ఉన్నతాధికారులను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ టి.సాయిమనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, డీఎస్పీలు వెంకటేష్, రెహమాన్, రాఘవేంద్రరావు, రమణ మూర్తి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్జున్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం



నవతెలంగాణ-చండ్రుగొండ

సార్వత్రిక ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో అశ్వరావుపేట నియోజకవర్గంలోని చండ్రుగొండ లోకల్ గ్రామాలలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి అర్జున్ విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారంలో నాయకులు దూసుకుపోతున్నారు. పలు వీధులలో గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, పేరుకు పోయిన సమస్యలన్నీ పరిష్కరిస్తానని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రామిరెడ్డి, వెంకటరత్నం, మండల కమిటీ సభ్యులు వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, మిరియాల మోహన్ రావు రామడుగు వెంకటాచారి, ఖమ్మంపాటి కాంతారావు, కార్యకర్తలు తదితరులు ఈ పాల్గొన్నారు.

పోలింగ్ బూతుల పర్యవేక్షణ...



నవతెలంగాణ-జూలూరుపాడు

మండల పరిధిలోని సూరారం, వెంగన్న పాలెం, గుండెపుడి, అనంతారం, నల్లబండబోడు, కాకర్ల మొద్దుల గూడెం, దుబ్బ తండా గ్రామాలలో పోలింగ్ బూతులను రూట్ అధికారి ఎంపీడీవో వెంకటేశ్వరరావు ఆదివారం పరిశీలించారు. పోలింగ్ బూతులలో సీసీ కెమెరాలు, విద్యుత్ సదుపాయం తదితర విషయాలను పరిశీలించారు. రూట్ అధికారి వెంట ఏఎస్ఐ తిరుపతిరావు, కార్యదర్శి కృష్ణలు ఉన్నారు.

రేగాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి మోరెం



నవతెలంగాణ-బూర్గంపాడు

పినపాక నియోజకవర్గ అభివృద్ధికి చిరునామా రేగా కాంతారావు అని బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి మోరెం భాస్కరరావు అన్నారు. ఆదివారం సాయంత్రం మండల పరిధిలోని సారపాకలో గల పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలన సర్వతో ముఖాభివృద్ధితో ముందుకు సాగుతుందని, అనేక సంక్షేమ పథకాలతో బడుగు, బలహీన వర్గాలకు కేసీఆర్ ప్రభుత్వం అండ దండగా ఉందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో రేగా నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాటలను ఓటర్లు అసహ్యించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. రేగా కాంతారావు పై అసత్యప్రచారాలను మానుకోవాలని ఆయన హితవు పలికారు. రేగా కాంతారావు ఓ విజన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని, నియోజకవర్గంలోని మారు మూల ప్రాంతంలో కూడా అభివృద్ధి చేశారని ఆయన తెలిపారు. పోడు భూములను పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కు, రేగా కాంతారావుకే దక్కుతుందన్నారు. రేగా కాంతారావును గెలిపిస్తే నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్ట్ దళితబంధు పథకాన్ని ప్రతి దళిత కుటుంబానికి అందించడం జరుగుతుందన్నారు. ఈనెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి రేగా కాంతారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు టి.రాజశేఖర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, ఉద్యమ కారులు పోడియం నరేంద్ర, కొత్తగూడెం మాజీ మండల అధ్యక్షులు బండి రాజుగౌడ్, కొత్తగూడెం టౌన్ నాయకులు రామన్, సారపాక టౌన్ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వలదాసు సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటు వేయాలంటే ఇవి ఉండాల్సిందే

నవతెలంగాణ-పినపాక

ఓటు వేయడానికి తప్పనిసరిగా ఫోటోతో కూడిన గుర్తింపు పత్రం ఉండాల్సిందేనని ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంపీఓ వెంకటేశ్వరరావు సూచించారు. ఏదో ఒక గుర్తింపు కార్డు లేకపోతే ఓటు వేయడానికి ఎన్నికల అధికారులు అనుమతించరన్నారు. ఎన్నికల సిబ్బంది ఇంటింటికి పంపిణీ చేసే స్లిప్పు కేవలం పోలింగ్ కేంద్రం, ఓటర్ల జాబితాలో క్రమ సంఖ్యతో కూడిన సమాచారం కోసం మాత్రమే ఉంటుందని, ఆ స్లిప్పుతో పాటు ఖచ్చితంగా ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి ఉండాలన్నారు. ప్రత్యేక వైకల్యం కలిగిన దివ్యాంగులైతే కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డును చూపించి కూడా ఓటు వేయవచ్చన్నారు. మిగతా వారైతే ఖచ్చితంగా ఓటింగ్ స్లిప్పుతో పాటు ఓటరు ఫోటో గుర్తింపు కార్డు,ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, ఫోటోతో కూడిన బ్యాంకు లేదా పోస్టాఫీస్ పాస్ బుక్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ కార్డు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసే ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు, ఎన్ పీఆర్ కింద ఆర్జీఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్ పోర్టు, ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జారీ చేసే ఫోటోతో కూడిన గుర్తింపు కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసే అధికారికగుర్తింపు కార్డు, దివ్యాంగులకు జారీ చేసే సర్టిఫికెట్ వీటిలో ఏదో ఒకటి కచ్చితంగా తమ వెంట తీసుకొని వెళ్లాలన్నారు.



రానున్నది ఇందిరమ్మ రాజ్యం...

- ప్రజలకు ఆరు గ్యారెంటీలు అండా దండ
- గూడెంలో సిపిఐ, కాంగ్రెస్ పవనాలు
- ఎన్నికల ప్రచారంలో కూనంనేని

నవతెలంగాణ-కొత్తగూడెం

తెలంగాణ రాష్ట్రంలో రానున్నది ఇందిరమ్మ రాజ్యమని, కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అండా దండ అని, కొత్తగూడెంలో సిపిఐ, కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని ఎన్నికల ప్రచారంలో కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం కొత్తగూడెంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా చుంచుపల్లి, విద్యానగర్, సార్వయ్య కాలనీ, బర్మక్యాంప్‌లలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్, టిడిపి, సిపిఎం, సిపిఐ ఎంఎల్, ప్రజాపంథా, టీజేఎస్ పార్టీలు బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలుపు కొరకు ప్రచారాలు సాగించారు. ప్రచారంలో భాగంగా సాంబశివరావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు అష్ట కష్టాలు పడ్డారన్నారు.

రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఉంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడ్డాక కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి 6 గ్యారెంటీలు చేరేవరకు శ్రమిస్తానని ఆయన అన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలపై అనునిత్యం పోరాటాలు సాగించే పార్టీ కమ్యూనిస్టు సిపిఐ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐ నాయకులు నాగ సీతారాములు, వాసిరెడ్డి మురళి, వాసిరెడ్డి రమేష్, దుర్గరాశి వెంకన్న, భాగం మహేశ్వరరావు, భాగం మాధవరావు, ఆంతోటి పాల్, సర్పంచ్ గోవింద్, ఎంపిటిసి విజయలక్ష్మి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీతో కిక్కిరిసిన రోడ్లు

పాయం విజయాన్ని కోరుతూ భారీ ప్రదర్శన

నవ తెలంగాణ-అశ్వాపురం

మండలంలో ఆదివారం చేపట్టిన బైక్ ర్యాలీతో రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు విజయాన్ని కాంక్షిస్తూ మిత్రపక్షాలతో చేపట్టిన ఈ ర్యాలీ విజయవంతమైంది. వేల మోటార్ సైకిల్ తో ప్రారంభమైన ర్యాలీ తొలుత కళ్యాణపురం, మిట్ట గూడెం మీదుగా పాములపల్లి, కుమ్మరిగూడెం, అమ్మగారి పెల్లి, అమేర్ధ మీదుగా మండల కేంద్రానికి చేరుకున్నాయి. అనంతరం అక్కడి నుండి మొండికుంట, మల్లెల మడుగు, రామచంద్రాపురం, తుమ్మలచెరువు, గొందిగూడెం తో కలిపి 24 గ్రామ పంచాయతీ లలో ర్యాలీని కొనసాగించారు. ఈ సందర్భంగా నాయకులు బొల్లోజు అయోధ్య, పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. పినపాక నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల మద్దతు కాంగ్రెస్కే ఉందని, నేడు ప్రజలు కాంగ్రెస్ గెలుపు కోసం బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లపాటు పరిపాలన చేసిన కేసీఆర్ ప్రభుత్వం సామాన్యులకు, నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ర్యాలీలో ఎంపీపీ ముత్తినేని సుజాత, కమటం వెంకటేశ్వరరావు, అనంత నేని సురేష్, గాదె కేశవరెడ్డి, కాటేబోయిన నాగేశ్వరరావు, ముత్తినేని వాసు వేమనపల్లి రమేష్, భూ



రెడ్డి వెంకట్ రెడ్డి, మొర్వినేని చంద్రకళ, టీజేఎస్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



గిరిజనుల అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగు కోసం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేయండి

దుగ్గి కష్ణ గెలుపు కోసం సీపీఎం ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఇల్లందు

నియోజవర్గంలోని ఏజెన్సీ మండలాలలో గిరిజనుల అభివృద్ధి కోసం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేయాలని సీపీఐ(ఎం) కోరింది. అసెంబ్లీ అభ్యర్థి దుగ్గి కృష్ణ గెలుపు కోసం ఆదివారం తిలక్ నగర్, విజయలక్ష్మి నగర్ పంచాయతీలలో మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు నవీన్ మాట్లాడుతూ.. నిత్యం జీవితంలో గిరిజనులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా అడవి నుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని విమర్శించారు. ఏజెన్సీ ప్రజలకు రవాణా సౌకర్యాలు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బ్రిటిష్ కాలం నుండి రైల్వే ద్వారా బొగ్గు సరఫరా చేస్తున్నప్పటికీ రైలు మాత్రం నడపడం లేదన్నారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే హరిప్రియ, మాజీ ఎంపీ సీతారాం నాయక్, ప్రస్తుత ఎంపీ కవిత హామీలించినప్పటికీ నెరవేర్చ లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణను గెలిపిస్తే శక్తివంచన లేకుండా కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు శ్రీనివాస్, తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, ఆలేటి కిరణ్ కుమార్, వెంకన్న, వీరభద్రం, రాజు, గొప్రియ, కోటమ్మ, నీలా రాణి, సుజాత, కౌసల్య, చాందినీ, యాస్మన్, తదితరులు పాల్గొన్నారు.



సిపిఐ అభ్యర్థి కూనంనేని గెలుపుకు సిపిఎం సంపూర్ణ మద్దతు


నవతెలంగాణ-కొత్తగూడెం టౌన్

కొత్తగూడెం హనుమాన్ బస్తి నందు గుగులోత్ సక్రం అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు నందిపాటి రమేష్, శాఖ కార్యదర్శి రాజు మాట్లాడుతూ ఉమ్మడి కమ్యూనిస్టులు ఐక్యత సాగడం కోసం కొత్తగూడెం నియోజకవర్గంలో కునంనేని సాంబశివరావు కంకి కొడవలి గుర్తుకి ఓటు వేసి అసెంబ్లీకి పంపాలని అన్నారు. గెలిచే అభ్యర్థులు కమ్యూనిస్టు పార్టీ తరపున కార్మిక పక్షాన ప్రజల సమస్యలు మాట్లాడతారని అందుకని సిపిఐకి సిపిఎం సంపూర్ణ మద్దతిస్తుందని అన్నారు.

కాంగ్రెస్ తోనే సుపరిపాలన సాధ్యం

సొసైటీ చైర్మన్ లేళ్ళ వెంకట రెడ్డి

నవ తెలంగాణ - జూలూరుపాడు



మండల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్‌ని అధిక మెజారిటీతో గెలిపించాలని సొసైటీ చైర్మన్ లేళ్ళ వెంకట రెడ్డి అభ్యర్థించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే సుపరిపాలన సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అభ్యర్థులకు పూర్తి మెజార్టీ సంపాదించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని అన్నారు. సోనియాగాంధీ ఇచ్చిన ఆరు - గ్యారంటీలను గడప గడపకు తెలియపరుస్తూ కార్యకర్తలు అందరూ - ముందుకు వెళ్లాలని అన్నారు. వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇది ప్రతి కార్యకర్త బాధ్యతని అన్నారు. ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నమ్మి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు తెలంగాణను కేసీఆర్ ప్రభుత్వం ముందడుగులు వేసి ఇచ్చిన మోసం చేసిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు నిజం చేయలేదని వారి కుటుంబ పాలనే నడుస్తున్నదని ధ్వజమెత్తారు. నిజాం నిరంకుశ పరిపాలన చేస్తున్నాడని చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు లేక ఉపాధి కల్పన లేక రోడ్డు మీద పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీని అధి కారంలోకి తీసుకొని వచ్చి మనం కన్న కలలు నిజం చేసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ సహకరించి మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేయాలని కోరారు. దేశంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ఈ రెండు పార్టీలు చీకటి ఒప్పందాలు చేసుకొని పరిపాలన సాగిస్తున్నారని, వారికి మనకు ఇప్పుడు వచ్చిందని ఈ తగిన గుణపాఠం చెప్పే అవకాశం అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.



36 మంది కందాళ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరిక

నవతెలంగాణ-ఖమ్మం రూరల్

తిరుమలాయపాలేం మండలం బచ్చోడు, సోలిపురం గ్రామాలకు చెందిన 36 మంది యువత ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరినారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తన గెలుపునకు కృషి చేయాలని వారికి కందాళ సూచించారు.



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి...

రామసహాయం రఘురామి రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు

నవతెలంగాణ-కూసుమంచి

కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామానికి చెందిన సుమారు 25 కుటుంబాల వారు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వీరికి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు రామసహాయం రఘురామి రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పొంగులేటి శ్రీనివాస రెడ్డి కుమార్తె సప్ని రెడ్డి పార్టీలోకి వచ్చిన వారిని స్వాగతించారు. కిషన్ రావు, కొండపర్తి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల్లో గాడిచర్ల నవీన్, నర్రా వెంకటేశ్వర్లు, నర్రా వీరభద్రం, భుయ్యా నాగరాజు, రేగుల మల్లయ్య తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బత్తుల నాగేశ్వరరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. ముత్యాలగూడెం గ్రామంలో టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు ప్రచారం చేశారు.

కాంగ్రెస్ శ్రేణులు, అభిమానుల నడుమ పొంగులేటి ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు

కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ తన జన్మదిన వేడుకలను ఆదివారం జరుపుకున్నారు. సాయి గణేష్ నగర్ లోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. తనపై అభిమానంతో పలువురు కేక్ లు తీసుకురాగా కట్ చేసి అందరికీ తినిపించారు. అంతా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఇందరి నడుమ తన పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో సంతృప్తిగా ఉందని పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.

మీకు పూర్తి సహకారం అందిస్తా

- **డాక్టర్స్ మెడికల్ ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ**

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

డాక్టర్లకు, రిప్రెజెంటేటివ్స్‌కు గత పది సంవత్సరాలుగా అండగా ఉన్నానని, ఇక ముందు కూడా నా పూర్తి సహకారం అందిస్తానని బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలో సుడా డైరెక్టర్ పల్లా కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ పాల్గొని మాట్లాడారు. సొంత జాగా ఉన్న మెడికల్ రిప్రజెంటేటివ్స్ వారికి గృహలక్ష్మీ పథకం ద్వారా రూ. 3 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇండ్ల స్థలాలు లేని వారికి ప్రభుత్వం ద్వారా జాగా ఇచ్చి గృహలక్ష్మి పథకం మంజూరు చేసి ఇండ్లు కట్టించే బాధ్యత తీసుకుంటానని పేర్కొన్నారు. అదే విధంగా మెడికల్ రిప్రజెంటేటివ్స్ మీటింగ్ హాల్ ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, సుడా డైరెక్టర్ పల్లా కిరణ్ మాట్లాడుతూ.. మెడికల్ రిప్రజెంటేటివ్స్‌కి అజయ్ అన్నకి మధ్య ఒక వారధి లాగా ఉంటానని, అజయ్ అన్నని భారీ మెజారిటీతో గెలిపించాలని పల్లా కిరణ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కవిత, డా.రఘు, డా.చందన, డా.మోనిషా, డా.సౌమ్య, డా.సూర్య మిత్ర, డా.రెహన, డా.వెంకట్ క్రాంతి, మెడికల్ రిప్రజెంటేటివ్స్ జగన్, తదితరులు పాల్గొన్నారు.



నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్-2023 ను ప్రారంభించిన పువ్వాడ

12 గోల్డ్ మెడల్స్ సాధించిన టేకులపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు



ఖమ్మం నగరంలోని షాదీఖానాలో ఆదివారం పల్లా జాన్ రాములు మెమోరియల్ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్-2023ను ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ రిబ్బన్ కటింగ్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. కరాటే మాస్టర్ ఎండి. గఫూర్ ఆధ్వర్యంలో చాంపియన్షిప్‌లో పాల్గొన్న క్రీడాకారులకు బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అభినందనలు తెలిపారు. పల్లా జాన్ రాములు కుమారుడు పీస్ కమిటీ చైర్మన్ పల్లా రాజశేఖర్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు అమరగని వెంకన్న, కరాటే మాస్టర్స్, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ జరిగిన కరాటే పోటీల్లో టేకులపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థులకు ఉత్తమ ప్రదర్శన కనబరచి 12గోల్డ్ మెడల్స్ సాధించారు. మెరుగైన ప్రదర్శన చేసిన విద్యార్థులు పి.శ్రీవల్లి, వి.హర్షిత, టి.పున్యశ్రి, బి.దెబొర, ఎం.సుప్రియ, కె.సర్మిత, పి.అక్షయ, కె.బిందు, కె.రణశ్రి, బి.దివ్య,వి.వర్షిత, టి.శ్రావణిలను కరాటే మాస్టర్ రామకృష్ణను టేకులపల్లి గురుకుల ప్రిన్సిపాల్ మైథిలి,వైస్ ప్రిన్సిపాల్ రమేష్, కలిసి ప్రత్యేకంగా అభినందించారు.



మీరు నాలుకలు కోస్తే...

మేము పీకలు కోయగలం

- కానీ అది మా సంస్కారం కాదు
- స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజలను రెచ్చగొట్టొద్దు
- బీఆర్ఎస్ పాలేరు అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ- ఖమ్మంరూరల్

" మిస్టర్ శ్రీనివాస్‌రెడ్డి నువ్వు మా కార్యకర్తల నాలుకలు కోస్తే...మేము మీ పీకలు కోయగలం...కానీ సంస్కారం అడ్డుస్తోంది... మన స్వార్థం కోసం అమాయక ప్రజలను రెచ్చగొట్టొద్దు" అని పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గుదిమళ్ల, వెంకటగిరి, గుర్రాల పాడు, తీర్థాల, మద్దివారిగూడెం, పొలిశెట్టి గూడెం, మంగళగూడెం గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కందాళ ఉపేందర్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాసరెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ మా పార్టీ కార్యకర్తలను బెదిరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రజలు ఎవరికి నచ్చిన వారికి వారు ఓటు వేస్తారని వివరించారు. రాజకీయ నాయకుడు అంటే పదిమందికి ఆదర్శంగా ఉండాలని, ప్రజల మంచి కోరాలన్నారు. కానీ ప్రజలను రెచ్చగొట్టి గొడవలు సృష్టించాలని చూడటం మంచి పద్ధతి కాదన్నారు. ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి కానీ ప్రజలు ఎవరితో ఘర్షణ పెట్టుకోకుండా మంచిగా ఉండాలన్నారు. మీ అందరికీ ఉపేందర్‌రెడ్డి మంచి చేస్తాడు, చేయగలడు అనుకుంటేనే తనకు ఓటు వేసి గెలిపించాలన్నారు. స్థానికంగా ఉండి నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఆపదలో ఆదుకుంటున్న తనకు ఓటు వేసి గెలిపిస్తే మరో ఐదేళ్ల పాటు మరింత సేవ చేస్తానన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలందరికి సేవ చేస్తున్నట్లు గుర్తు చేశారు. పనికోసం, ఆపదలో ఆదుకోవాలంటూ వచ్చిన ఎవరిని కూడా ఏ పార్టీ అని అడగకుండా సహాయం చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ నిధులతో పాటుగా, తన సొంత నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, పేరం వెంకటేశ్వర్లు, సామినేని తిరుపతయ్య, బుర్ర మహేష్, తీగల నాగరాజు, ఉపేందర్, రవి, నాగయ్య, సర్పంచులు బాలు నాయక్, రాధిక, ఎంపీటీసీ సైదాబీ తదితరులు పాల్గొన్నారు.



ధన రాజకీయాలను ఓడించండి

సీపీఐ(ఎం) పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ-ఖమ్మంరూరల్

ధనంతో రాజకీయం చేసే వారిని చిత్తుచిత్తుగా ఓడించాలని పాలేరు సీపీఐ(ఎం) అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలంలోని నాయుడుపేట, నడిమి తండా, ఇందిరమ్మ కాలనీ, సప్తగిరి నగర్, టీఎన్జీవోస్ కాలనీ, రాజీవ్ గృహకల్ప, శ్రీ సాయి గణేష్ నగర్‌లో ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడారు. పాలేరులో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఓటుకి వేల రూపాయలు ఇస్తూ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తూ గెలవాలని చూస్తున్నారని విమర్శించారు. 50 ఏళ్లుగా పట్టిన జెండాను విడవకుండా ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం, దళితుల సంక్షేమం కోసం, రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం పాదయాత్రలు, సైకిల్ యాత్ర చేసిన ఘనత తనకు ఉందన్నారు. ఓటర్లంటే అంగట్లో సరుకుల కంటే దారుణంగా భావిస్తూ వ్యాపారవేత్తలు రాజకీయాల్లోకి ప్రవేశించి మాయమాటలతో, డబ్బు సంచులతో ప్రజలను వంచించి చట్టసభల్లోకి ప్రవేశిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదన్నారు. ప్రజాస్వామ్యం గెలవాలంటే నిజాయితీపరులు చట్టసభల్లో ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రశ్నించేవాడు అసెంబ్లీలో ఉంటే ప్రజలకు న్యాయం జరుగుతుందని, ధనంతో గెలిచిన వాళ్ళు చట్టసభల్లోకి వెళితే వాళ్ల వ్యాపార అభివృద్ధి కోసం ప్రయత్నాలు చేస్తారే తప్ప ప్రజా సంక్షేమం పట్టదని విమర్శించారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎంలో 5వ నెంబర్‌లో ఉన్న సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి ప్రజలు అత్యధిక మెజార్టీతో తనని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పాలేరు ఇంచార్జ్ బండి రమేష్, నాయకులు నంద్ర ప్రసాద్, ఉరడీ సుదర్శన్‌రెడ్డి, పి.సంగయ్య, పి.మోహన్‌రావు, నందిగామ కృష్ణ, మోరబోయిన పుల్లయ్య, ఏటుకూరి ప్రసాదరావు, పద్మ, గుమ్మడి నర్సయ్య, వేగినాటి నరేష్, సునీల్, కస్థల ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల అభివృద్ధి ఘనత నాదే

- ఆదర్శ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతా..
- ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి
- ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి వనమా
- ఎన్నికల ప్రచారంలో వనమాకు ఘన స్వాగతం



నవతెలంగాణ-పాల్వంచ

కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలను తన హయాంలో ఎంతగానో అభివృద్ధి చేశానని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల దీవెనలు, భగవంతుడి ఆశీస్సులతో మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే రెండింటిని ఆదర్శం మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతానని కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 13 వార్డుల్లో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వార్డులకు చెందిన పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున ఆయనకు ఘన స్వాగతం పలికారు. వనమా నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ వనమా వెంట మేమున్నామంటూ ప్రచారంలో ముందుకు సాగారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పలు వార్డుల్లో పర్యటిస్తూ ప్రజలకు అభివాదం చేస్తూ పెండింగ్ సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రజలను ఉత్సాహపరిచారు. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను విడుదల చేస్తుందని చెప్పారు. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో కొత్తగూడెం మున్సిపాలిటీని ఎంతో అభివృద్ధి చేశామని రాబోయే రోజుల్లో అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాలను కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. కోట్లాది రూపాయలను కొత్తగూడెం, పాల్వంచ అభివృద్ధి కోసం కేటాయించిన ఘనత తనదేనని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కొత్తగూడెం,పాల్వంచ మున్సిపాలిటీలకు రూ.120 కోట్ల మేర నిధులను కేటాయించారని వాటి ద్వారా పలు వార్డుల్లో అభివద్ధి కార్యక్రమాలను చేపట్టామని వివరించారు. ఎక్కడా లేని విధంగా కొత్తగూడెం, పాల్వంచలలో సెంట్రల్ లైటింగ్ సిస్టం అందుబాటులోకి తెచ్చామని అన్నారు. అంతేకాకుండా మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో పట్టణ ప్రగతి కార్యక్రమంలో విశేషమైన అభివృద్ధి పనులను చేపట్టి జంట పట్టణాలను సుందరంగా తీర్చిదిద్దామని తెలిపారు. పట్టణ ప్రగతిలో విరివిగా మొక్కలు నాటడం ప్రకృతి వనాల నిర్మించడం, క్రీడాస్థలాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా సీఎంతో మాట్లాడి మున్సిపాలిటీలకు అత్యధిక నిధులను తెప్పించానని గుర్తు చేశారు. కొత్తగూడెం మున్సిపాలిటీ తరహాలో పాల్వంచను సైతం అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేస్తామని వనమా అన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు అత్యధికంగా ఓట్లు వేసి మెజార్టీలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గత నెల రోజులుగా తన వెంట నడుస్తూ ప్రచారంలో ప్రోత్సహిస్తున్న సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో మరో నాలుగు రోజులు నిరంతరం కష్టపడి ఎన్నికల్లో మరింత మెజార్టీ వచ్చేలా అందరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, పలు వార్డులకు చెందిన కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. మహనీయుల త్యాగ నిరతిని పాటించి సమాజానికి సేవలు అందించాలి. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడవెల్లి కృష్ణ పాల్గొన్నారు.



సత్తుపల్లి పౌరుషాల గడ్డ

- డబ్బుకు అమ్ముడు పోరు : తుమ్మల
- భట్టి, రాగమయి గెలుపును ఆపలేరు
- పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-వేంసూరు

సత్తుపల్లి పౌరశాల గడ్డం.. డబ్బుకు అమ్ముడు పోరని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి నుండి లింగపాలెం వేంసూరు, మర్లపాడు, లచ్చన్న గూడెం, వెంకటాపురం, కందుకూరు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మర్లపాడులో జరిగిన కార్నర్ మీటింగ్‌లో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నియోజక వర్గంలో మట్టా కుటుంబం మొదటి నుండి మూడు రంగుల జెండాలు వదలకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన చరిత్ర ఆ కుటుంబానికి ఉందని ఆడబిడ్డను గెలిపించుకో వాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలో పథకాలను సత్తుపల్లి నుండే శ్రీకారం చుడతామని హామీనిచ్చారు. మట్టా రాగమాయికి, భట్టి, పొంగులేటికి తను అండగా ఉంటామని అన్నారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ పారిశ్రామికవేత్త డబ్బు సంచులతో వచ్చినా కాంగ్రెస్ ప్రభంజనంలో కొట్టుకుపోవడం ఖాయమన్నారు. సత్తుపల్లి కాంగ్రెస్‌కు కంచుకోట అని తెలిపారు. ఐదు సంవత్సరాలైనా రుణమాఫీ చేయలే ప్రజల సంపదలో కేసీఆర్ కుటుంబం దోచు కుంటుందని అన్నారు ఈ ఎన్నిక దొరలకి ప్రజలకి మధ్య జరుగుతుందని ప్రజల సంపదలు ప్రజలకే పంచాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు పథకాన్ని మీ ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు. మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగమాయి గెలుపు కొరకు ప్రతి కార్యకర్త ఈ మూడు రోజులు సైనికుల్లా పనిచేసి గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి బహుమతిగా ఇవ్వాలన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన గెలుపును ఆపలేరని చెప్పారు. ఈ ర్యాలీలో నున్న రామకృష్ణ, పుచ్చకాయల సోమిరెడ్డి, కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఎండి.ఫైజుద్దీన్, టిడిపి నాయకులు బొంతు విజయలక్ష్మి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి నాకు ఓటేయండి

బీఆర్ఎస్ సత్తుపల్లి అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య

నవతెలంగాణ-వేంసూరు

వేంసూరు మండలంలో జరిగిన అభివృద్ధిని చూసి నాకు ఓటు వేయాలని బీఆర్ఎస్ సత్తుపల్లి అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శనివారం పల్లెవాడ మీదుగా ఎర్రగుంట వరకు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలలో చేసిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని, మాయ మాటలతో ప్రజలను మోసం చేయడానికి మరోసారి మీ ముందుకు వచ్చే వారికి బుద్ధి చెప్పాలన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరతానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, సురేష్, గాయం రాంబాబు, రాందాస్, ప్రతాపరెడ్డి, సత్యనారాయణరెడ్డి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.



సమస్యలకు నిలయాలు

అంగన్‌వాడీ కేంద్రాలు

- 8 నెలలుగా పని చయని బోరు
- నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న చిన్నారులు

నవతెలంగాణ-బోనకల్

ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటుండగా మరొకవైపు అంగన్‌వాడీ కేంద్రాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. అంగన్వాడి కేంద్రాలు సమస్యలకు నిలయాలుగా మారుతున్నాయి. అయినా పట్టించుకునే వారే కరువయ్యారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడి కేంద్రాల పరిస్థితి ఈ విధంగా ఉంటే గ్రామీణ ప్రాంతాలలో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతుంది. బోనకల్ ప్రాథమిక పాఠశాలలో మూడు అంగన్వాడి కేంద్రాలను నిర్వహిస్తున్నారు. ఈ మూడు కేంద్రాల్లో సుమారు 25 మంది చిన్నారులు ఉన్నారు. ప్రాథమిక పాఠశాలకు ఏర్పాటుచేసిన మినీ వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా మారింది. ఈ వాటర్ ప్లాంట్ కు గ్రామపంచాయతీ నుంచి మంచినీటి కనేక్షన్ ఇచ్చారు. కాని గ్రామపంచాయతీ రెండు రోజులకు ఒకసారి మంచి నీటిని విడుదల చేస్తున్నారు. దీనివల్ల ఆ పాఠశాల విద్యార్థులకే ఆ నీరు సరిపోతున్నాయి. దీనికి తోడు పాఠశాలకు మోటార్ కూడా ఉంది. ఆ నీరు కూడా టాయిలెట్స్ కి, విద్యార్థులకే సరిపోతున్నాయి. దీనికి తోడు పాఠశాలలో చేతు బోరు కూడా ఉంది. ఈ చేతు బోరే అంగన్‌వాడీ కేంద్రాలకు ఆధారంగా ఉంది. 8 నెలల నుంచి ఈ బోరు కూడా పనిచేయటం లేదు. దీంతో మూడు అంగన్‌వాడీ కేంద్రాలకు నీటి సమస్య తీవ్రంగా ఏర్పడింది. చిన్నారుల వంటకు కూడా నీరు లేకపోవడంతో ఆయాలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఆ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సద్దా బాబు పాఠశాలకు చెందిన మోటార్ నుంచి నీటిని ఇస్తున్నారు. చిన్నారులు మూత్రానికి వెళ్లనా, బహిర్భూమికి వెళ్లిన శుభ్రం చేసుకోవడానికి నీటి సమస్య తీవ్రంగా ఉంది. దీంతో అంగన్వాడి కేంద్రం ఉపాధ్యాయురాల్లు, ఆయాలు సంబంధిత చిన్నారుల తల్లులకు సమాచారం అందిస్తున్నారు. దీంతో చిన్నారులు తల్లులు అంగన్వాడి కేంద్రాలకు నీళ్ల తీసుకొని వచ్చి శుభ్రం చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇది ఇలా ఉండగా పొలాలకు వెళ్లే తల్లుల చిన్నారుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఇదే విషయంపై అంగనవాడీ కేంద్రాల కార్యకర్తలను ప్రశ్నించగా నీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. శిశు సంక్షేమ శాఖ ఈ సమస్యకు సంబంధం లేదని అంటున్నారని, గ్రామపంచాయతీ నీటి వసతి కల్పించవలసి ఉంటుందని అంటున్నారని వారు తెలిపారు. 8 నెలల నుంచి ఉన్న బోరు పని చేయటం లేదని ఎవరికి చెప్పినా పట్టించుకోవటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సద్దా బాబు బోరు మరమ్మతు పనులు చేయించడానికి తాను డబ్బులు ఇస్తానని, బోరు మరమ్మతు చేసే వారిని పిలిపించుకోమని చెప్పిన అంగన్‌వాడి కార్యకర్తలలో స్పందన కనిపించడం లేదు. తమకు ఎవరు తెలియదని సమాధానం చెబుతున్నారు. అంగన్‌వాడి కేంద్రాలు పలు సమస్యలకు నిలయంగా ఉండటంతో ప్రధానంగా నీటి సమస్య ఉండటంతో చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపించడానికి వెనుక ముందు ఆడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అంగన్వాడి కేంద్రాలలో గల ప్రధాన నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు. లేదా ఇదే పరిస్థితి కొనసాగితే తాము అంగన్వాడి కేంద్రాలకు తమ పిల్లలను పంపించలేమని చెప్తున్నారు. మండల అధికారులు కూడా ఈ సమస్యపై దష్టి సారించాలని చిన్నారుల తల్లి కోరుతున్నారు.





పనిచేయని బోరు



ఓటు హక్కు వినియోగంపై అవగాహన

- నిరంతర నిఘా,పోలీస్ తనిఖీలు
- గోడ రాతలు, సి.విజిల్ మొబైల్ యాప్ ద్వారా విస్తృత ప్రచారం

నవతెలంగాణ-ముదిగొండ

తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్థానాలకు ఎలక్షన్ కమిషన్ ఈనెల 30న ఎన్నికలు నిర్వహిస్తుంది. ఈఅసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటు హక్కు వినియోగంపై మండలంలో వివిధ గ్రామాల్లో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో పోలింగ్ బూతుల వద్ద, పాఠశాల గోడల మీద గోడ రాతలు, సి,విజిల్ మొబైల్ యాప్ ద్వారా ప్రజలకు విస్తతంగా అవగాహన కల్పిస్తున్నారు. సి,విజిల్ యాప్ మొబైల్ ఫోన్లో ఎలా డౌన్లోడ్ చేసుకునే విధానాన్ని డెమోను వివిధ పాఠశాలలో ప్రదర్శిస్తూ వివరిస్తున్నారు. తాసిల్దార్, ఎంపీడీవో పర్యవేక్షణలో పోలింగ్ బూత్లను సందర్శించి పరిశీలించారు. బీఎల్వోలతో మాట్లాడి ఓటర్లకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల్లో రాజకీయ పార్టీ నాయకులు ఓటర్లకు,డబ్బు, మద్యం పంపిణీ చేయటంపై సి, విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఎన్నికల్లో ప్రశాంతంగా జరిపేందుకు మండల పోలీస్ యంత్రాంగం అప్రమత్తమై ఎస్సై గజ్జెల నరేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర సరిహద్దు వల్లభిలో అంతర్రాష్ట్ర చెక్పోస్ట్ ఏర్పాటు చేసి వాహనాలు తనిఖీలు నిర్వహిస్తూ నిరంతరం నిఘా పెట్టారు. పోలీస్ నిఘా విభాగాల అధికారులు, విజిలెన్స్ పోలీస్ సిబ్బంది గ్రామాల్లో తనిఖీలు చేపట్టారు, బెల్ట్ షాపులను మూసివేసి నగదు,మద్యం రవాణాపై నిఘా పెంచారు. తాసిల్దార్ ఎర్రపాటి రామారావు, ఎంపీడీవో విడివి అశోక్ కుమార్ ఎంపీఓ పి సూర్యనారాయణ గ్రామాల్లో పర్యటిస్తూ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఓటర్లకు ఓట్ల స్లిప్పుల పంపిణీ పంచాయతీ కార్యదర్శులు, బిఎల్వోల ద్వారా అందజేయిస్తున్నారు. మండలంలో 55 బూతుల ద్వారా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ శాంతియుతంగా నిర్వహించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఎన్నికల నిర్వహించేందుకు,ఓటర్లు రాజకీయ పార్టీ వారు సహకరించేందుకు చర్యలు చేపట్టారు.



ఎన్నికల ప్రచారంలో పాలడుగు ముందడుగు

పల్లె పల్లెలో పెరుగుతున్న భాస్కర్ కు జనఆదరణ

మధిర గెలుపు బాటలో ఎర్రజెండా రెపరెపలు.

నవతెలంగాణ ముదిగొండ



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) 8 స్థానాల్లో సత్తా చాటేందుకు ఒంటరిగా ఎన్నికల బరిలో ఎమ్మెల్యే అభ్యర్థులను నిలిపింది. ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహిస్తూ ప్రజాక్షేత్రంలో దూసుకుపోతున్నారు. 8 స్థానాల్లో సిపిఐ(ఎం) అభ్యర్థులు, ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులకు దీటైన పోటీ ఇస్తూ నువ్వా... నేనా అన్నట్టు ఢీ కొడుతున్నారు. ప్రధానంగా కమ్యూనిస్టులు ప్రాబల్యం ఉన్న మధిర నియోజకవర్గంలో ప్రజా, కార్మికోద్యమ పోరాటాల సారధి పాలడుగు భాస్కర్‌ను సిపిఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల రంగంలో దించారు. సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నేత పాలడుగు భాస్కర్, ప్రజా పోరాటాలకు గొడుగుగా నిలిచి మధిర ఎన్నికల ప్రచారంలో పాలడుగు ముందడుగు వేస్తూ పల్లె,పల్లెల్లో అడుగులు వేస్తూ ఉత్సాహభరితంగా, ఉత్తేజంతో ప్రజాక్షేత్రంలో దూసుకుపోతున్నారు. పాలడుగు భాస్కర్ ఎన్నికల ప్రచారానికి పల్లెలో జనం నుండి భారీ స్పందన లభిస్తుంది. ప్రచారంలో జన ఆదరణ పొందుతూ ప్రజా అభిమానాన్ని పొందుతున్నారు. మధిర నియోజకవర్గం ఐదు మండలాలు ఎర్రుపాలెం మధిర, బోనకల్లు, చింతకాని, ముదిగొండలలో భాస్కర్ తనదైన శైలిలో చాకచక్యంగా ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ముదిగొండ మండలంలో 25 గ్రామపంచాయతీలలో పాలడుగు భాస్కర్ ఎన్నికల ప్రచారానికి భారీ సంఖ్యలో జనం హాజరై ఎర్రజెండా సత్తాను చాటి చెప్పుతూ సుత్తికొడవలి నక్షత్రం గుర్తుకే మన ఓటు అంటూ ముందుకు వస్తున్నారు. గ్రామ, గ్రామాన పాలడుగుకు ప్రజల మద్దతు పెరుగుతుంది. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులకు దీటైన పోటీ ఇస్తూ ఎన్నికల పోటీ గెలుపులో నువ్వా.... నేనా..! అన్నట్టు అధికార బారాస, కాంగ్రెస్ అభ్యర్థులకు గుండె జల్లుమనేలా ప్రచార సభలు, ర్యాలీల ద్వారా పాలడుగు భాస్కర్ ముచ్చెమటలు పట్టిస్తున్నారు. మునిపెన్నడు లేని విధంగా మధిరలో పోటీ ఇస్తున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులపై ప్రజాక్షేత్రంలో అనుకూల వాతావరణం లేకపోవడంతో ఆ, అభ్యర్థులపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత సిపిఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ కు అనుకూల పవనాలు వీస్తున్నాయని తెలుస్తుంది. పాలడుగుకు ప్రజల నుండి బలంగా మద్దతు పొందేవిధంగా అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.మధిరలో సిపిఐ(ఎం)కు కలిసి రానున్నదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.అధికార బారాస, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులకు ప్రత్యామ్నాయంగా పాలడుగు భాస్కర్ గెలుపు బాటలో పయనిస్తున్నారని పలువురు భావిస్తున్నారు.



ఎన్నికల వేళ.. కూలీలకు గిరాకీ

- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ప్రచార సభలకు కూలికెళుతున్న కూలీలు
- కోలాటం, డప్పు వాయిద్యాల కళాకారులకు ఉపాధి
- ప్రచార సభలకు డబ్బులు ఇచ్చి జనాన్ని పోగేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ముదిగొండ

తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్థానాలకు ఈ నెల 30న ఎన్నికల పోలింగ్ జరగనున్నది. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు మండలంలోని అధికార బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థుల ఎన్నికల ప్రచారాలకు కూలీలకు మంచి గిరాకీ దొరికింది. కోలాట దళం, డప్పు వాయిద్యాలు కళాకారులకు ఈఎన్నికల వేళ, గిరాకీ పెరిగింది. రోజువారి కూలికి ఎన్నికల ప్రచారానికి వెళు తున్నారు. అభ్యర్థుల ప్రచార సభలకు గ్రామాలలో జనాన్ని పోగేసేందుకు నాయకులు నాన తంటాలు పడుతున్నారు. రోజువారి కూలి ఇచ్చి మహిళలను ప్రచార సభలకు తీసుకొస్తున్నారు. స్వచ్ఛందంగా పార్టీల ప్రచార సభలకు హాజరయ్యే జనమే కరువయ్యారు. మండలంలో వివిధ గ్రామాల్లో ఇటీవల జరిగిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రచారాలకు గ్రామస్థాయి నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని జనాన్ని ప్రచార సభల్లోకి తీసుకురాటానికి డబ్బులు కూలి రూపంలో అందజేసి ప్రజానీకాన్ని ప్రచార సభలకు తీసుకొస్తున్నారు. పార్టీల కార్యకర్తలు నామమాత్రంగా హాజరు కావడంతో ప్రచార సభలు పేలవంగా జరుగుతున్నాయి. ప్రజల నుండి స్పందన కరువైంది.ధనాన్ని ప్రయోగించి జనాన్ని సభలకు తీసుకెళ్లడం బూర్జువ పార్టీలకు సవాలుగా మారింది.



సీపీఐ(ఎం) సభలకు స్వచ్ఛందంగా హాజరు

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీపీఐ(ఎం) చేపట్టిన ఉద్యమం, ఆందోళన, నిరసన సభలు, ధర్నాలకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, కమిట్మెంట్తో ప్రజానీకం స్వచ్ఛందంగా హాజరవుతారు. ర్యాలీ, ప్రచార సభలకు ఎలాంటి ధనమును ప్రయోగించాల్సిన అవసరం లేదు. ఒక్కరగాది, ఇద్దరు కాదు, వందలాది మంది హాజరవుతారు. మధిర నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ ఎన్నికల ప్రచార ర్యాలీ సభలకు మండలంలోని భారీ సంఖ్యలో హాజరయ్యి ఎర్రజెండా సత్తాను చాటారు. ఎరుపులో మెరుపై మెరిశారు. ఎలాంటి ఆశలు ప్రలోభాలు లొంగకుండా ఎర్రసైన్యంమై, ఎర్రజెండా బిడ్డలు ఉత్తేజంతో ఉరకలే వేస్తారు. పాలడుగు భాస్కర్ గెలుపుకై అవిశ్రాంతంగా కృషి చేస్తారు.

అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులలో పాపం ఎవరిది?

- మధిర అభివృద్ధి అంటే ఇదేనా?
- బోనకల్, ఖమ్మం ప్రధాన రహదారి మరమ్మత్తుల కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 'పాలడుగు భాస్కర్' పాదయాత్ర
- అధికార, ప్రతిపక్ష నాయకులు ఎక్కడ?



నవతెలంగాణ-బోనకల్

బోనకల్ మండల కేంద్రంలో గల రైల్వే ఓవర్ బ్రిడ్జి అత్యంత ప్రమాదకరంగా తయారైవుంది. అదేవిధంగా బోనకల్ - ఖమ్మం ప్రధాన రహదారి అత్యంత ప్రమాదకరంగా తయారై నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ రెండు ప్రధాన సమస్యలు బోనకల్ మండల ప్రజలను తీవ్రంగా వేధిస్తున్నాయి. ఐదు సంవత్సరాలుగా మధిర ఎమ్మెల్యేగా మల్లు భట్టి విక్రమార్క ఉన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా లింగాల కమల్ రాజు ఉన్నారు. మండల కేంద్రంలో గల రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రస్తుతం వాహనాలు వెళ్లే పరిస్థితి కూడా లేకుండా తయారైవుంది. ఈ అభ్యర్థులు ఇరువురు ఈ ఆర్‌ఓబి బ్రిడ్జి గుండానే ప్రచారం కోసం రాకపోకలు సాగిస్తున్నారు. కాని ఈ రెండు సమస్యల గురించి మల్లు భట్టి విక్రమార్క గాని లింగాల కమల్ రాజు గాని ఈ ఎన్నికల ప్రచారంలో ఎక్కడ నోరు ఎత్తలేదు. ఒకరు ఎమ్మెల్యేగా మరొకరు జడ్పీ చైర్మన్‌గా ఉండి కూడా ఈ సమస్యల గురించి ఏనాడు పట్టించుకోలేదు. కాని తనను ఈ ఎన్నికలలో గెలిపిస్తే మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని, సుందరవనంగా తీర్చుదిద్దుతామని, మధిర నియోజకవర్గ స్వరూపాన్ని మార్చి వేస్తామని, మధిర నియోజకవర్గంలో ఇక సమస్య అంటూ ఏమీ ఉండవని వాగ్దానాల వర్షం కురిపిస్తున్నారు. ప్రస్తుతం పదవిలో ఉన్నవారు, ఈ రెండు ప్రధాన సమస్యల గురించి ఎందుకు పట్టించుకోలేదని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కాని తమను గెలిపిస్తే మాత్రం అభివృద్ధి చేస్తామని చెబుతున్నారని, వీరి మాటలు ఎలా నమ్మాలంటూ మండల ప్రజల ప్రశ్నిస్తున్నారు. పదవిలో ఉన్నప్పుడు సమస్యల పరిష్కరించకుండా మరలా తమను గెలిపిస్తే అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తామని మాయమాటల చెబుతూ ప్రచారం నిర్వహిస్తున్నారని అభివృద్ధి కాముకులు అంటున్నారు. ఈ సమస్యలను ఎందుకు పరిష్కరించలేదో, ఈ సమస్యల పరిష్కారం కోసం వారు చేసిన కృషి ఏమిటో మాత్రం ఈ అభ్యర్థులు చెప్పటం లేదు. కాని ఏ పదవిలో లేకున్నా సిపిఎం మధిర నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాలడుగు భాస్కర్ మాత్రం తనను గెలిపిస్తే ప్రభుత్వంపై పోరాటం చేసి బోనకల్ - ఖమ్మం ప్రధాన రోడ్డు మరమ్మత్తు పనులకు నిధులు తీసుకువస్తానని ఎన్నికల ప్రచార సభలలో ప్రజలకు వాగ్దానం చేస్తున్నారు. ఏ పదవిలేని భాస్కర్ తనను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని చెప్పటంలో వాస్తవం ఉంది. కాని ఇంతకుముందే పదవులే ఉండి ఈ సమస్యలను ప్రస్తావించకుండా ఊక దుంపుడు ఉపన్యాసాలు చేస్తూ, అభివృద్ధి జపం చేయటం పట్ల ప్రజలు ఒక్కసారి ఆలోచించి, నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేసే అభ్యర్థికి ఓటు వేయటం వలన ఉపయోగం జరుగుతుంది. కాని అలా కాకుండా డబ్బు సంచులతో ఓటర్లను కొనుగోలు చేసి గెలిచిన అభ్యర్థి ఏమి చేస్తాడో ఒక్కసారి ఓటర్లందరూ ఆలోచించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. మధిర నియోజకవర్గంలో ఏ పదవి లేకపోయినా బోనకల్ - ఖమ్మం ప్రధాన రోడ్డు కు వెంటనే నిధులు మంజూరు చేసి మరమ్మత్తు పనులు చేపట్టాలని సిపిఎం చింతకాని మండల కమిటీ ఆధ్వర్యంలో పందిళ్ళపల్లి నుంచి నాగులవంచ వరకు పాదయాత్ర నిర్వహించింది. ఈ పాదయాత్రలో ఆనాడు సిపిఎం మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు జిల్లా, చింతకాని మండల నాయకులు ఈ ఏడాది ఆగస్టు 14వ తేదీన పాదయాత్ర కూడా నిర్వహించారు. బోనకల్ - ఖమ్మం ప్రధాన రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ ప్రమాదంలో కొంతమంది. అనేకమంది తీవ్ర గాయాలు పాలై మంచానికే పరిమితమయ్యారు. బోనకల్ ఆర్వోబి బ్రిడ్జి సగం ప్రమాదకరంగా మారి ఉంది. మరో మార్గం లేక వాహనాలు ఈ బ్రిడ్జి పై నుంచే వెళ్తున్నాయి. ఈ బ్రిడ్జిపై కూడా నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అయినా పట్టించుకున్న వారే కరువయ్యారు. ఇంతటి ప్రధాన సమస్యల మాత్రం బూర్జువా పార్టీ అభ్యర్థులు ఎక్కడ ప్రస్తావించకపోవడం విశేషం. ఏ పదవి లేకపోయినా ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తున్న సిపిఎం అభ్యర్థి కావాలా? పదవిలో ఉండి ఆ పదవిని అనుభవిస్తూ, ఆ పదవిని ప్రజా అవసరాల కోసం వినియోగించకుండా, తమ స్వార్థం కోసం ఆ పదమని అలంకారంగా తయారుచేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు కావాలా ఓటర్లు ఆలోచించుకోవాల్సిన రోజు వచ్చింది. పదవని వ్యక్తిగత సంపాదన కోసం, హెూదా కోసం, ఫోటో కాల్ కోసం వినియోగించే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు, పదవిని ప్రజల కోసం మాత్రమే వినియోగించే సిపిఎం అభ్యర్థి ఈ ఎన్నికలలో పోటీ చేస్తున్న సంగతి విధితమే. మల్లు భట్టి విక్రమార్క, లింగాల కమల్ రాజు, పాలడుగు భాస్కర్ మధ్య ప్రధాన పోటీ ఉంది. ముగ్గురు అభ్యర్థులలో ప్రజా సేవకుడిగా ఉండే అభ్యర్థిని ఓటర్లే ఎంచుకోవాలి. ఈ నెల 30వ తేదీన ఓటర్లు బాగా ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అభివృద్ధి కాముకులు కోరుతున్నారు.







కారే రావాలి సారే గెలవాలి

కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-కామేపల్లి

కారే రావాలి సారే గెలవాలి అని కామేపల్లి మండల పరిధిలోని బర్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఇల్లందులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత హరిప్రియ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధికి ఆకర్షితులమై బిఆర్ఎస్ పార్టీలో చేరటం జరిగిందన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రత్యేక కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరి సింగ్ నాయక్, వడియాల కృష్ణారెడ్డి, మూడు శ్రీను, గ్రామశాఖ అద్యక్షులు ఈసు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి విజయ్ కాంత్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-మధిర

ఉస్మానియా విశ్వవిద్యాలయం కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో అద్దంకి విజయ్ కాంత్ డాక్టరేట్ సాధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని కాలజ్ ఆఫ్ టెక్నాలజీ మాజీ ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్. శ్యాంసుందర్ పర్యవేక్షణలో నావెల్ అండ్ ఇంటెన్సిఫైడ్ ప్రాసెస్ ఫర్ ద ప్రొడక్షన్ ఆఫ్ డైమిథైల్ ఫామా అమయిడ్ డైమథైల్ ఎసిటాల్ అను అంశంపై విస్తృతమైన పరిశోధన పూర్తి చేసి సమర్పించిన పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచ్ అధికారులు ఆయనకు కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో పీహెచ్డీ పట్టా ప్రధానం చేస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.





ప్రజా సంపదను పంది కొక్కుల తిన్న బీఆర్ఎస్‌ను ఓడించాలి

కాంగ్రెస్ మధిర అభ్యర్థి భట్టి విక్రమార్క

నవతెలంగాణ-ఎర్రుపాలెం

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ ప్రజా సంపదను 10 సంవ త్సరాలుగా పంది కొక్కుల్లాగా తిన్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో బుద్ధి చెప్పి ఓడించాలని కాంగ్రెస్ మధిర అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. మండలంలో భట్టి విక్రమార్క గెలుపును కాంక్షిస్తూ ఆదివారం గుంటుపల్లి గోపారం నుండి మీనవోలు గ్రామం వరకు భారీ బైక్ ర్యాలీనీ మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, భట్టి విక్రమార్కులతో కలిసి ప్రారంభించారు. బైక్ ర్యాలీలో మం డల కాంగ్రెస్ వర్గాలు పాల్గొన్నారు. కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఐలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, శీలం ప్రతాపరెడ్డి, బండారు నరసింహారావు, మల్లెల లక్ష్మణరావు, బాబురావు, షేక్ ఇస్మాయిల్, షేక్ జానీ భాష, దేవరకొండ శ్రీను, అనుమోల కృష్ణారావు, వేజెండ్ల సాయికుమార్, రాజీవ్ గాంధీ, జంగా ప్రసాద్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, ఆకుల నాగేశ్వరరావు, జానకి శివ, గూడురి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇండిపెండెంట్ అభ్యర్థి అనురాధ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-కామేపల్లి

కామేపల్లి మండలంలో ఇండిపెండెంట్ ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థి గుమ్మడి అనురాధ మండలంలో ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనూరాధ మాట్లాడుతూ అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాను నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ఆవుల అశోక్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

నీళ్లు, నిధులు, నియామకాలు దారి తప్పాయి

నిరుద్యోగ జేపీసీ చైర్మెన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్

నవతెలంగాణ-ఎర్రుపాలెం



స్వరాష్టంలో నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఉద్యమించిన విద్యార్థులు, నిరుద్యోగుల ఆకాంక్ష నెరవేరకుండా దారి తప్పాయని తెలంగాణ నిరుద్యోగ, విద్యార్థి జేఏసీ సంఘం చైర్మెన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఎర్రుపాలెం మండల పరిధిలోని కండ్రిక గ్రామంలో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో 1200 మంది అమరవీరుల త్యాగం నెరవేరలేదని, కేసీఆర్ మాట తప్పి ఉద్యమ వ్యతి రేకులని ప్రోత్సహించి, ఉద్యమ కారుల ను మోసం చేసారని విమర్శించారు.తెలంగాణాలో కేసీఆర్ కుటుంబం తప్పా వేరెవ్వరు అభివద్ధి చెంద లేదని విమర్శించారు. అన్ని నియోజక వర్గాల్లో తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం పని చేస్తున్నామని తెలిపారు. దొరల పాలనను అంత మొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సమత సుదర్శన్, వేజండ్ల సాయి కుమార్, విద్యార్థి నాయకులు జి.కిరణ్ కుమార్, అంజన్న యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాం ధీ, సిహెచ్.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తుమ్మల విజయాన్ని ఆకాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థానిక త్రీ టౌన్ ప్రాంతంలోని 33వ డివిజన్‌లో కాంగ్రెస్ ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని ఆకాంక్షిస్తూ పార్టీ శ్రేణులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్క ఓటరు మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పెద్దలు కొత్త సీతారాములు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రటరీ తాళ్లూరి హనుమంతరావు, తాళ్లూరి రాజేష్, తాళ్లూరి హరీష్, గజ్జి సూర్యనారాయణ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపతి సఫియా, గుడి చుట్టూ మధు, సిరంశెట్టి వేణు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.